Regd No M. 1118

సంపుటం 47 సంచిక 223

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 16-11-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
23-11-60 తేదీ సంచికనుండి
"మనుషులు - మనసులు"
పెద్ద కథ
తప్పక చదవండి.

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

నెల్లూరుజిల్లాలో వర్షాధిక్యతవల్ల 46 చెరువులకు గండ్లు

కేంద్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం

10 మంది సభ్యులతో నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 14: కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికి సంక్షేమ కార్యక్రమాన్ని సమన్వయపరచే నిమిత్తము ప్రథమ చర్యగా 10 మంది సభ్యులుగల ఒక సంఘంను నియమించినట్లు నేడిక్కడ ప్రకటించారు.

ఈ సంఘానికి దేశీయాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి నాయకత్వం (అధ్యక్షుడు) వహిస్తారు. ఆర్థిక (వ్యయ విభాగం); కార్మిక; రక్షణ; సమాచార (సమాచార విభాగం), గృహనిర్మాణ, ఆరోగ్య,విద్యా మంత్రిత్వశాఖల కార్యదర్శులు-వింటి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్, రైల్వేబోర్డు సభ్యుడు (ఉద్యోగి) సంఘంలోని తతిమ్మా సభ్యులు; ముఖ్యసంక్షేమాధికారి సంఘ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

పలుచోట్ల విపరీతనష్టం కలిగినట్లు అధికార్లకు వర్తమానం

సత్వర సహాయానికి కలెక్టర్ చేరు 8 వేలు మంజూరు

('ఆంధ్రపత్రిక' విలేకరి)

నెల్లూరు, నవంబరు 15: ఇటీవల అతివృష్టి ఫలితముగా నెల్లూరుజిల్లాలో 46 చెరువులు తెగినట్లు ఇంతవరకు అధికార్లకు అందిన వర్తమానంద్వారా తెలుస్తోంది. జిల్లాకలెక్టరు సహాయ కార్యక్రమాల నిమిత్తము ఎనిమిదివేల రూపాయలు మంజూరు చేశారు.

నెల్లూరు చెరువు తెగుతూ వుండగా ఇతర ఇంజనీర్లతో కలిసి సూపరింటెండింగ్ ఇంజనీరు మరమ్మతు చేసినందున ప్రమాదం వెయ్యి యకరాలకు నష్టము తప్పిపోయింది.

సూళూరుపేట తాలూకాలో 17, నెల్లూరు 14, కోవూరు 2, వెంకటగిరి 1, ఆత్మకూరు 1, దర్శి 1, ఉదయగిరి 1, రాపూరు తాలూకాలో 7 చెరువులు తెగినట్లు తెలుస్తున్నది.

వాకాడు దగ్గర సువర్ణముఖికట్టలు తెగుతూ వుండగా హరిజన్ హాస్టలు విద్యార్థులు రెండు వందలమంది మట్టి పోసి కట్టలను కాపాడారు.

నెల్లూరులో ఆర్. యం. ఎస్. ఆఫీసులో ఆరు అడుగుల నీరు వుంది. చుట్టుపట్ల అంతా జలమయంగా వుంది.

గూడూరు నగరంలో ముంపు: బీదల భీభత్సం

గూడూరు, నవంబరు 12: మొన్న నిన్న కురిసిన అతివృష్టివల్ల ఎన్నడూ రానంత వరద వచ్చింది. క్రొత్త జి. యన్. టి రోడ్డుకు చాలినన్ని తూములు లేనందున కుంభ వృష్టివల్ల పొంగిన ప్రవాహం రోడ్డు నానుకొని దాదాపు 6 అడుగుల మేరకు పెరిగి పోయినది. ఇందువల్ల తూర్పు నగరం పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయి పోయినవి. ఇంచుమించు మొత్తం నగరంపల్లపు ప్రాంతాలలో పెదల గృహాలు 500 కూలిపోయినవి. పొలాలగట్లలో నుండిన దేవాదులు గడిసెలన్ని పాడయిపోయినవి. కొన్ని వేల నష్టం ప్రాప్తించినది. నిన్న సాయంత్రం క్రొత్త రోడ్డుకు పైకి వెల్లుచికి ప్రవాహం గంగ్లు వేసింది. తూములు కూలిపోయినవి. ఇంచుమించు 1 ఫర్లాంగుల రోడ్డు పత్తాలేకుండా పోయింది. గండ్లవల్ల అటు ఇటుపోలేక కొన్ని లారీలు చిక్కు బడిపోయినవి.

ప్రవాహం ఉధృతం అయిన దిలగాయతు స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ పెద్లేటి వెంకట కృష్ణారెడ్డిగారు (యం. యల్. సి) తన అనుచర బృందంతో నాల్గువేపుల తిరుగుతు అవసర చర్యలు జరిపించారు. సరస్వతీ టాకీసువారు వరద బాధితులకు నియ్యం పంచారు. ఈ ప్రమాదానికి కారణమైన రోడ్డు నిర్మాణాన్ని గూడూరు రైతులుగట్లాడ్తున్నారు. పాత రోడ్డుకు ప్రవాహము బంధింపబడకుండా రెండు పెద్ద వారధులు మూడు రోడ్డు డాములు నిర్మింపబడి యుండగా కొత్తరోడ్డును అతి ఎత్తుగా పెంచుటే గాక ప్రవాహ వేగాన్ని అడ్డి వేయునట్లు చాలినన్ని తూములు, రోడ్డు డాములు లేకుండా నిర్మించడంవల్ల అనేక ఎకరాలు యిసుక దిబ్బలపాలు గావడం, దాదాపు రెండువేల ఎకరాల నీరు పైర్లు దెబ్బతినడం జరిగింది. అప్పటి అసిస్టెంటు ఇంజనీరుగారితో రైతులు మొర పెట్టుకున్నా వారి కర్థం అయ్యింది కాదు. ఇప్పుడు రోడ్డు మరమ్మతులకు ప్రయత్నించునప్పుడైనా యదార్థాన్ని గుర్తించాలని, మరల యిట్టి ప్రమాదాలు జరుగకుండా చూడాలని రైతులు తెల్పుతున్నారు. వరదబాధితు లెందరో నిరాశ్రయులై యున్నారు. ఇంకను ట్రాఫికు ట్రంకురోడ్డులో ప్రారంభం కాలేదు. గూడూరు-మనుబోలు మధ్య 84-88 మైళ్ళలో పంబలేరు-కండ్లేరు ప్రవాహము లూరచుకొని పారుతున్నవి. పాత రోడ్డులోని పాతివంతెనలు ఉన్నవో కూలినవో తెలియరాక ఉన్నది. కోట, కొత్తపాలెం, ఏరూరు బస్సులు మినహా ఏ బస్సులు నడవడంలేదు. (స్వ. వి.)

రష్యా సూచన త్రోసివేత

చైనా సభ్యత్వంపై

పారిస్, నవంబర్ 15: కొమింటాంగ్ చైనా ప్రతినిధివర్గాన్ని తొలగించి కమ్యూనిస్టు చైనాకు స్థానమిప్పించడానికై సోవియట్ యూనియన్ నిన్న ప్రపంచవిజ్ఞానసమితి మహాసభలో చేసిన ప్రయత్నం విఫలమైంది.

కోమింటాంగ్ సభ్యత్వానికి అనుకూలంగా 44 వోట్లు, ప్రతికూలంగా 26 వోట్లు వచ్చినవి. 15 మంది తటస్థంగా వున్నారు.

ప్రభుత్వం ఇస్తానన్న సహాయం తీరు: ఉపాధ్యాయుల వినతి.

6 టన్నుల దొంగ కర్పూరం స్వాధీనం

మధురై, నవంబర్ 14:— రు 2½ లక్షలు విలువచేసే 6 టన్నుల దొంగకర్పూరాన్ని ఎక్సైజు, కస్టమ్స్ పోలీసులు నేడిక్కడ ఒక ఇంటినుండి స్వాధీనం చేసుకున్నారు.

జపాన్ కర్పూరాన్ని శ్రీలంక నుండి దొంగతనంగా చేరవేశారని భావించారు. శ్రీలంకలో పౌను రు 6 ఖరీదుచేసే ఈ కర్పూరం ఇక్కడ రు 25 లకు అమ్ముడు పోతున్నదని పోలీసులు తెల్పారు.

189 చెక్కపెట్టెలలో ఉన్న ఈకర్పూరాన్ని కస్టమ్స్ కార్యాలయానికి లారీతో రెండుమార్లు తీసుకుపోవలసి వచ్చింది.

దొంగ కర్పూరాన్ని మధురలో స్వాధీనం చేసుకోవడం ఇది మూడవసారి. దక్షిణ హిందూదేశములో ఇంతటి దొంగ కర్పూరాన్ని స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమం అని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

వంశధారనదిలో పడవ ప్రమాదం

ఐదుగురి దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 15:— శ్రీకాకుళము జిల్లాలో వంశధారనదిలో పడవప్రమాదం సంభవించి అయిదుగురు మునిగిపోయినట్లు ఇక్కడికి చేరిన వార్తలద్వారా తెలుస్తోంది.

వివరాలు పూర్తిగాఅందలేదుగానిఒక పడవ ముఖలింగం యాత్రాస్థలము నకు యాత్రికులను తీసుకొని వెడుతూన్నట్లు, పడవ వడ్డు సమీపిస్తుండగా తొందరగా దిగాలని త్రోసుకోవటంలో పడవ తలక్రిందులైనట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ లో తాజాగా సంభవించిన మరో ఈ పడవ ప్రమాదము గూర్చి దర్యాప్తు చేయుటకు జిల్లా ఉద్యోగులు సంఘటన జరిగినచోటుకు వెళ్లారు.

బాలలఉత్సవం

హైదరాబాదులో లక్షమంది హాజరు

హైదరాబాద్, నవంబరు 15: ప్రధానమంత్రి జన్మదినోత్సవం, అఖిల భారత బాలదినోత్సవాల సందర్భంగా నిన్న ఇక్కడ పోలీస్ స్టేడియంలో జరిగిన బాలోత్సవంలో లక్షమంది బాలలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జరిగిన విన్యాసాలలోనూ సంగీతనృత్య ప్రదర్శనలలోనూ వేల మంది బాలబాలికలు పాల్గొన్నారు.

కురుక్షేత్ర సంగ్రామ దృశ్యాప్రదర్శన అన్నిటిలోకీ కనులపండువుగా ఉంది.

పతాకోత్సవం చేసిన ఆంధ్రప్రభుత్వ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు నవంబరు పద్నాలుగు ప్రధాని నెహ్రూ జన్మదినం కావటంవల్ల పవిత్రమైన దినం అని అన్నారు. "భారతదేశ చరిత్రలోనే కాక ప్రపంచ చరిత్రలోనే ఈ రోజు అతి పవిత్రమైనది. ఈ నాడే 'శాంతి ప్రపక' జన్మించింది" అని ఆయన అన్నారు.

శ్రీ ఉనూకు వీడ్కోలు

న్యూఢిల్లీ, నవంబర్ 15: బర్మా ప్రధానిశ్రీ నూమెఘుల్ సరాయిమీదుగా బహారస్‌కు నేడు రైలులో బయలుదేరారు.

ప్రధాని నెహ్రూ, దౌత్యప్రతినిధి వర్గాల సభ్యులు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖలోని ఉన్నతోద్యోగులు బర్మా ప్రధానికి వీడ్కోలిచ్చారు.

ప్రివిలేజ్ తీర్మాన బిల్లుపై చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 14: రెవెన్యూ, పౌరవ్యయ శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, కొన్ని కంపెనీల ప్రివిలేజ్ తీర్మాన బిల్లుపై చర్చించే డివిడెండ్లను క్రమబద్ధం చేయడానికి ఉద్దేశించిన బిల్లును పరిశీలక సంఘానికి పంపించాలనే ప్రతిపాదనను నేడు లోక్ సభలో చేశారు. డిశంబరు 5 నాటికి పరిశీలక సంఘం నివేదికసభవారికి అందవలసి వుంది. ఈ బిల్లుమీద రేపు సభలో చర్చ జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ హరిజన యువజన సంక్షేమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14: గత రాత్రి ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో ఆంధ్రప్రదేశ్ హరిజన యువజనసంక్షేమ సంఘం శ్రీ ఎస్. బి. కృష్ణరావు నిర్వాహకులుగా ఏర్పడింది. తాత్కాలిక సంఘంలో మరి ముగ్గురు సభ్యులుకూడా నియమించబడ్డారు.

సాంఘిక, ఆర్థిక, విద్యారంగాలలో హరిజనయువకులు, విద్యార్థుల పురోభివృద్ధికి కృషిచేయటమే ఈ సంఘం ఆశయమని ఎస్. బి. కృష్ణమూర్తి చెప్పారు.

ఈ సంఘ నిబంధనావళిని రచించటానికిగాను నవంబర్ చివరి వారంలో జంటనగరాలనుండి, జిల్లాలలోని వివిధ ప్రాంతాలనుండి ప్రతినిధులు సమావేశం కావలరని తెలుస్తున్నది.

బియ్యం దర తగ్గకుండా ధాన్య సేకరణ: విరివిగా దిగుమతులు

రానున్ననాల్గేళ్లకు బర్మాతో ఒప్పందం: భారత ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, నవంబర్ 15: బియ్యపు నిల్వలను ఎక్కువ చేసేందుకు కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ వచ్చే నెలలో క్రొత్తగా ధాన్య సేకరణ ప్రారంభిస్తుందని తెలిసింది. ముఖ్యంగా ఒరిస్సా, పంజాబ్, ఆంధ్రలలోను, బహుశః మధ్య ప్రదేశ్ లో కూడా ధాన్యం సేకరిస్తుంది.

మిగులు ధాన్యాలు ఖరీదుచేయడం ద్వారా ధరలు పడిపోకుండాచేసి, వ్యవసాయదారునికి నష్టములేకుండా చూడటము ఈ ధాన్య సేకరణ ఉద్దేశము. బియ్యానికి తగుధర ఉంటుందని భావించారు.

ప్రస్తుతము బియ్యపునిల్వలు తృప్తికరంగా వున్నవి. సుమారు 12 లక్షల టన్నుల బియ్యం నిల్వవున్నవి. 5 ఎండ్లలో భారత్ అమెరికానుండి 10 లక్షల టన్నుల బియ్యం పొందుతుంది. బర్మానుండి ఇంకా బియ్యము కొనుగోలు చేసేందుకు బర్మా ప్రతినిధివర్గంతో సంప్రతింపులు జరుగుతున్నవి.

4, 5 ఎండ్లలో బర్మానుండి భారత్ 20 లక్షల టన్నుల బియ్యం ఖరీదుచేయవచ్చు. కొంతవరకు బియ్యం ఖరీదును భారత్ వస్తువినిమయ పద్ధతిన చెల్లించ దలచుకున్నది.

ఐక్య అరబ్ రిపబ్లిక్, తాయిలాండ్ దేశాలుచేసిన బియ్యపు విక్రయ ప్రతిపాదనలు పరిశీలనలో వున్నవి.

పదేళ్ళ హరిజన బాల సాహసికి జాతీయపతకం

కరీంనగర్‌వాసికి భారతబాలల సంక్షేమసంఘంవారి బహూకరణ

హైదరాబాద్, నవంబర్ 14: చిగురుపాటి వెంకట నరసు అనే పదేళ్ల హరిజనబాలుని సాహసానికి అఖిలభారత బాలల సంక్షేమసంఘం న్యూఢిల్లీవారి జాతీయ పతకం లభించింది. ఈ బాలుడు కరీంనగర్ నివాసి.

గత జనవరినెలలో ఒక ఆరేళ్లి బాలిక ప్రమాదవశాత్తు బావిలోపడగా వెంకట నరసు అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించి ఆబాలికను కాపాడాడు.

తనతోటి స్నేహితురాలితో ఆడుకుంటున్న ఒకబాలిక ప్రమాదవశాత్తు బావిలోపడింది. వెంటనే ఆబాలిక తల్లీ, స్నేహితురాలు కేకలు పెట్టారు ఆ పక్కనే ఆడుకుంటున్న వెంకటనరసు ఆకేకలు విని వెంటనే అక్కడికి పరుగెత్తి బావిలో దూకి బాలికను రక్షించాడు.

బాలల దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేడియంలో జరిగిన పాఠశాల విద్యార్థుల సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు వెంకటనరసుకు జాతీయపతకాన్ని బహూకరించారు.

శ్రీ పట్టాభిరామారావు వెంకటనరసుతో కరచాలనంచేసి అతని సాహసాన్ని అభినందిస్తూ ఫలకం తట్టారు.

విడతలదండు

సింగరి, నవంబరు 14. 5 మైళ్ళ పాడవు, 3 మైళ్ల వెడల్పున మిడుతల దండు నిన్న మధ్యాహ్నము ఈ సబ్-డివిజన్ మీదుగా ఈశాన్యం వైపుగా వెళ్ళింది.

మిడతల దండులో కొంతభాగం పొలాలలో వాలి రబీపైర్లకు తీవ్రనష్టం కల్గించిందని అధికారులు తెల్పారు.

తంగెడపడవ ప్రమాద బాధితులు

మరి నలుగురికి మూడువేలు చెల్లింపు

హైదరాబాదు, నవంబర్ 14: తంగెడదగ్గర కృష్ణానదిలో సంభవించిన పడవప్రమాదంలో భర్తలను కోల్పోయిన ముగ్గురికి, భార్యను కోల్పోయిన ఒకరికి విరాళంగా 3,000 రూపాయలు పంచిపెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఈ పడవప్రమాదంలో మొత్తం 87 మంది మరణించారు. ఇంతకుపూర్వం పది కుటుంబాలవారికి 10 వేల రూపాయలు, ప్రభుత్వం యిచ్చింది. మునిగిపోతున్న ముగ్గురుపిల్లలను రక్షించి సాహసంచూపిన ఒకామెకు నగదు బహుమతిగా 300 రూపాయలు చెల్లించారు కూడా.

భారతదేశానికి ఆర్థిక సహాయం

ప్రాచ్యఖండంలో కమ్యూనిజాన్ని అరికట్టే మార్గంపై కెనెడీ కృతనిశ్చయం

నూతన వైదేశిక విధానానికి రూపకల్పన

వాషింగ్టన్, నవంబరు 15: భారతదేశంలో దారిద్ర్యాన్ని తొలగించడానికి వీలయినంత ఎక్కువగా సహాయం చేయాలని తాము కృతనిశ్చయులమై వున్నట్లు అమెరికా అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ జాన్ కెనెడీ నేడు తమ మిత్రులతో జరిపిన గోష్ఠిలో వెల్లడించారు.

శ్రీ కెనెడీ తాము తమ నాలుగేళ్ల పదవీకాలంలో అనుసరించ దలచిన విదేశాంగవిధానంలో వరుసక్రమ ప్రాధాన్యము ఇవ్వటానికి నిర్ణయించిన అంశాలలో భారతదేశపు ఆర్థికాభివృద్ధికూడా ఒకటని తెలిసింది.

నియంతృత్వ పద్ధతులకు దిగకుండా భారతదేశం తన ఆర్థికసమస్యలను ఎలా పరిష్కరించగలదూ అన్న దానిపైనే, ఆసియాలో కమ్యూనిజంపై సాగే దీర్ఘకాలపు పోరాటం ఆధారపడి వుంటుందని శ్రీ కెనెడీ భావం.

విదేశాలకు సహాయంగా నిర్ణయించే మొత్తాలలో భారతదేశానికిచేసే కేటాయింపులు ఎక్కువ చేయాలని శ్రీ కెనెడీ ఆదేశించవచ్చని ప్రజాస్వామ్య సమాజంలో స్థిరమైన ఆర్థికవ్యవస్థను జయప్రదంగా నిర్మించుకోవడానికి ఇతర వారిశ్రామిక దేశాలుకూడా అత్యధికంగా సహాయపడాలని కోరవచ్చని తెలియవచ్చింది.

ఓటు స్వేచ్ఛతోపాటు అన్నవస్త్రాలు కూడా తమ ప్రజలకు ఇవ్వగలగటానికి నిశ్చయించుకున్న ఒక ఆసియాదేశానికి పాశ్చాత్యప్రపంచం ఏంచేయాలో చూపటమే కెనెడీ ఆశయం అని తెలియవచ్చింది.

భారతదేశపు ప్రస్తుత ప్రణాళిక, వచ్చే ప్రణాళిక, విజయవంతం కావడానికి హామీల నిచ్చేందుకు తనవిధంగా వ్యవహరించాలని ఆదేశించటానికి కెనెడీ సిద్ధంగా వున్నట్లు ఆయన మిత్రులుచెప్తున్నారు. భారతదేశానికి పంపే రాయబార ప్రతినిధులు, ఆర్థికసహాయ ప్రతినిధివర్గాలు, బాగా అనుభవం, నేర్పు వున్నవారై వుండాలని కెనెడీ భావిస్తున్నారు.

శ్రీ కెనెడీ ఇదివరలో భారతదేశంలో రాయబారిగావుండిన జాన్ మెర్మన్ కూపర్‌కు చాలా సన్నిహితులు. భారతదేశానికి పెద్దఎత్తున సహాయపడాలని కూపర్‌తోపాటు అర్థించివున్నారు.

శ్రీ కెనెడీ, శ్రీ కూపర్, "భారతదేశానికి సహాయపడే క్లబ్" వంటిది ఒకటి స్థాపించడానికి కారకులు. ఇందులో బ్రిటన్, అమెరికా, కెనడా, పశ్చిమజర్మనీ, జపాన్‌లు సభ్యులు. ఈ దేశాలు భారతదేశపు విదేశీద్రవ్యకొరతను తీర్చటానికి సహాయపడుతున్నవి.

చైనా సరిహద్దుకు పరికరాల రవాణా: రష్యాతో ఒప్పందం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, నవంబర్ 14:— చైనా సరిహద్దులకు రోడ్డు నిర్మాణ పరికరాల రవాణాకు అవసరంగా కావలసిన విధానము పరస్పరా విషయంలో రష్యాతో ఒప్పందముపై సంతకాలు చేసి డాక్టర్ డి. ఎస్. కొటారి బృందము తిరిగివచ్చారు. ఈ బృందములో ఇద్దరు సభ్యులు మట్టిని తవ్వేపరికరాల కొనుగోలు నిమిత్తము జపాన్ వెళ్ళారు.

న్యూఢిల్లీ సిటిజన్స్ బ్యాంకు

న్యూఢిల్లీ, నవంబర్ 14:— న్యూ సిటిజన్స్ బ్యాంకును పునర్నిర్మించి మరో పెద్దబ్యాంకుతో విలీనం చేయుటకుగాను కేంద్ర ప్రభుత్వంవారు ఈ బ్యాంకుకు 1960 నవంబర్ 15 నుంచి 1961 ఫిబ్రవరి 14 వరకు మారటోరియం మంజూరు చేశారు.

ఈచర్యవలన బ్యాంకుస్థితి తప్పిలం అయినట్లు భావించకూడదని ఒకప్రకటన చేశారు.

పొగాకు గాథ... 3

పొగాకు ఉపయోగము దాని వాడుక అమెరికా మంచి ఐరోపా, ఇండియా మరియు తదితర దేశములకు వ్యాపించినది. 1508 లో పోర్చుగీసువారు తత్సంబంధమైన 'టబాకో' మరియు 'బంగారు దుంపను' మన దేశానికి తీసుకువచ్చారు. అప్పటి లగాయతు అవి భారతదేశపు పంట భూములందు ఆవిర్భవించి వుండుచున్నవి. భారతదేశమందు పొగాకు పండే ముఖ్య రాష్ట్రములు, బొంబాయి, బీహార్, ఆంధ్రా, బెంగాల్, మద్రాస్, మైసూర్.

పనామా
మంచి సిగరెట్—
చివరిదమ్మువరకూ మంచిది

బొంబాయి—57
భారతదేశమందు
ఇట్టి పరిశ్రమల్లో
గొప్ప కాలేయ సంస్థ

GT.703 TEL. Greens' Adv.

దేవసుందరి

సినిమా నటులు

మీగు సినిమా గుర్తుకొచ్చి, సెలకు మంచి ఆదాయం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. తిరస్కృతులు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(A.P.M.) PHAGWARA (N.R)

100% వాటర్ ప్రూఫ్
టార్ పాలిన్ లకు
సంప్రతించండి
డేనిష్ వాటర్ ప్రూఫ్
మెటీరియల్స్ ప్రై॥ లి॥
146, దోస్గ్రి వీధి, బొంబాయి-9.
Phone. 70446 Gram. Lorrycover

టెండరు నోటీసు

మార్కాపురం పంచాయితీ బస్టు స్టాండు ఏరియాలో పది అంగళ్లు కట్టుటకు 21-11-60 తేదీ ఉదయం 10-30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీలువేసిన టెండర్లు తీసుకోబడును.

ఎస్టిమేటు మొత్తం	రు. 22,600/-
డిపాజిటు	రు. 565/-

పూర్తి వివరములు పంచాయితీ ఆఫీసులో పనిచేయు కార్యనిర్వహణాధికారి తెలుసుకొనవలెను.
ఇ. వెంకిరెడ్డి,
కార్యనిర్వహణాధికారి.
10-11-60 మార్కాపురం.

విలిటరీ ఇంజనీరింగు సర్వీసు

కమాండరువర్క్సు ఇంజనీరు, ఫోర్టు సెంట్ జార్జి, మద్రాసు-2 వారు "లేక్ లైసెంసింగ్ సెక్షను 'బిఎడి' నందు (సుమారు) రు. 1.15 లక్షలు విలువ చేయు కొన్ని కట్టడములను బ్యారక్సులుగా మార్చుటకు MES లిస్టులోగల అప్రూవయిన కాంట్రాక్టరు లందరివద్ద నుండి టెండర్లు కోరుచున్నారు. టెండరు డాక్యుమెంట్లు తారీఖు 21-11-60వ తేదీలోపల వారికి చేరవలెను. MES లిస్టునందు లేని కాంట్రాక్టరులు వారి దరఖాస్తులతోపాటు వారి అనుభవము, ఆర్థిక స్థోమత మరియు ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ల వివరములతో దరఖాస్తు చేయవలయును.
DA 231(7)/60

కడప మునిసిపాలిటీ

నోటిఫికేషన్

కడప మునిసిపల్ మార్కెట్టువద్ద వై. వి. వీధిలో క్రొత్తగా కట్టబడిన అంగడి గదులను 1-12-60 తేదీ నుండి 31-3-64 వరకు ఉపయోగించుకొనుటకు 25-11-60 తేదీ సా॥ 3 గంటల నురడి గదులపట్ల బహిరంగముగా మునిసిపల్ కమిషనర్ గారు లేక వారివలన అధికారము పొందబడిన మునిసిపల్ అధికారుల వలన వేలము వేయబడును. పాటదారులు రూ 200/- డిపాజిట్టు చెల్లించి సాల్వెన్సీ సర్టిఫికేటు యిచ్చి వేలములో పాల్గొనవలెను. ఇతర షరతులు ఆఫీసు జరుగుదినములలో గం॥ 11 నుంచి 5 గంటలవరకు ఆఫీసులో తెలిసికొనవచ్చును. (సం) డి. రామచంద్రారెడ్డి
కమీషనరు.

గుంటూరు మార్కెటు కమిటీ,
గుంటూరు.
సవరణ

సెక్రమిటీ తాలూకు కౌన్సిలు మీటర్లు వగైరాల వేలం ది 19-11-60 తేదీ అని పొరబాటున 2-11-60 తేదీ ఆంధ్రపత్రికలో రెండవ పేజీన ప్రచురించబడినది. వేలం ది 17-11-60 తేదీ జరుగును అని సవరించి చదువ కోరడమైనది.

ఆంధ్రా యూనివర్శిటీ

కావలెను

ఆంధ్రా యూనివర్శిటీ వరల్సు హాస్టల్‌లో గుమాస్తా ఉద్యోగమునకు స్త్రీ అభ్యర్థులవద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం స్కేలు రు. 50-3-92-4-120. డియర్‌నెస్ అలవెన్సు రు. 36/- కాంటెన్సీటరి అలవెన్సు రు. 8/-

ఉద్యోగమునకు కావలసిన కనీస విద్యాయోగ్యత ఎస్.ఎస్.ఎల్.సి లో ఎలిజిబిలిటి, లేక మెట్రిక్యులేషన్ లేక అంగుకు సమమైన మరొక పరీక్షలో పాస్, లేక గ్రాడ్యుయేట్. మంచి దస్తూరి, అకౌంట్లు, పోర్టు నిర్వహణలో పూర్వానుభవముగల అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును.

పురియైన వయస్సు, విద్యాయోగ్యతలు వగైరా వివరములతో అభ్యర్థులు స్వదస్తూరిలో దరఖాస్తులను 1960 నవంబరు 24 వ తేదీనగాని లేక అంతకు పూర్వముగాని రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారికి చేరునట్లు పంపవలెను.
(సం) కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రార్. ఆంధ్రా యూనివర్శిటీ,
వాల్తేరు. 10-11-60.

అమ్మకము

క్రింద తెలుపబడిన ఆస్తులను 31 డిసెంబర్ 1960 తేదీ లోపల కొనుటకు సీలు చేసిన కవరులలో ఆఫర్లు క్రింది బాక్సు వెంబరుకు పంప కోరడమైనది.

1. అదిలాబాదు జిల్లా పెద్దపల్లి యందు (వార్ధా, బలార్షా రైల్వేలైను) చెక్కు చెదరక బాగుగానున్న కట్టడముల తోను, గోడౌనులతోను, మెషినరీతోను ఆయిలు మరియు రైసుమిల్లు.
2. అదిలాబాదు జిల్లా మానికగర్ నందు (వార్ధా, బలార్షా రైల్వేలైను) చెక్కు చెదరక బాగుగానున్న కట్టడములతోను, గోడౌనులతోను, మెషినరీతోను యున్న పత్తి జిన్నింగు యంత్రము మరియు ప్రెస్సింగు కమ్మీయులు మిల్లు.
3. టొబాకో బజారు, సికింద్రాబాదు నందలి నెం. 2-1-95 నుండి 99 వరకు రెండంతస్థుల కట్టడము, క్రింది అంతస్తు నందు రెండు పాములుగాను, మరియు మొదటి అంతస్థునందు ఇద్దరు మెడమెంటు గలిగి నేలపై కొయ్యము 813 చ. గజములు; కట్టబడుచున్న స్థలము 2500 చ. అడుగులు.
4. సికింద్రాబాద్, నెం. 152, పుష్పర్సులైను, బలమాకై పక్కనుండు నేలమరియు "రాణి బాగ్" బంగళా, రెండంతస్తుల భవనం (ఖాళీచేసి ఇవ్వబడును.) యిందు ఆధునిక వసతులు, డైట్ హౌసులు, గ్యారేజీలుగలవు. నేల పై కొలతం 15000 చ॥ గజములు పైగా. భవనముయొక్క పైకొలతం 5000 చ॥ అడుగులు. బావి, విశాలమైన తోట గలదు.

కొనదలచినవారు కూడా తెలియజేసిన యెడల వారికిగాని, వారి ఏజెంట్లకు గాని పై ఆస్తులను చూచుటకు తగిన ఏర్పాట్లు చేయగలము.

వివరములకు : బాక్సు నెం. 3393. C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

దక్షిణ రైల్వే

మద్రాసు - విజయవాడ మరియు రేణిగుంట - గూడూరు సెక్షనుల మధ్య నడుచు రైలుబండ్లు 14-11-60 నుండి 20-11-60 తేదీ వరకు క్రింద తెలిపిన విధముగా సవరింపబడినవి.

నెం. 21 ఎయిర్ కండిషన్డ్ డీలక్సు ఎక్స్‌ప్రెస్ మద్రాసు సెంట్రల్ నుండి 14, 18 తేదీలలో బయలుదేరు బండి రద్దు చేయబడినది.

న్యూఢిల్లీలో 16-వ తేదీన బయలుదేరి 18-వ తేదీ మద్రాసు సెంట్రల్ చేరు నెం. 22 ఎయిర్ కండిషన్డు డీలక్సు ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడినది.

నెం. 15 మరియు 16 గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ మామూలు ప్రకారమే వెళ్లును.

నెం. 4 మరియు 3 మద్రాసు - హౌరా మెయిల్సు మామూలు ప్రకారమే ప్రయాణము చేయును.

నెం. 17 మరియు 18 మద్రాసు - ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాసు - బిట్రగుంట సెక్షనుల మధ్య రద్దు చేయబడినది. అది బిట్రగుంట - ఢిల్లీల మధ్య మాత్రమే ప్రయాణము చేయును.

నెం. 71 మరియు 72 మద్రాసు-వాల్తేరు పాసెంజరు బండి మద్రాసు - బిట్రగుంట సెక్షనుల మధ్య రద్దు చేయబడినది. అది బిట్రగుంట-వాల్తేరుల మధ్య మాత్రమే ప్రయాణము చేయును.

నెం 77 మరియు 78 మద్రాసు - వాల్తేరు పాసెంజరు రైళ్ళు మామూలుగా ప్రయాణము చేయును.

నెం. 79 మరియు 80 రేణిగుంట - విజయవాడ పాసెంజరు రైళ్ళు, గూడూరు-విజయవాడ సెక్షనుల మధ్య రద్దు చేయబడినవి.

నెం. 73 మరియు 74 బిట్రగుంట - కోకినాడ పాసెంజరు రైళ్లు, బిట్రగుంట - విజయవాడ సెక్షనుల మధ్య రద్దు చేయబడినవి.

నెం. 439 మరియు 440 గూడూరు - బిట్రగుంట పాసెంజరు రైళ్లు రద్దు చేయబడినవి.

నెం. MG 3, GM 4, మరియు GM 5 లోకల్ రైళ్లు మద్రాసు - గుమ్మిడిపూడి సెక్షన్ మధ్య రద్దు చేయబడినవి.

నెం. 430 గూడూరు - మద్రాసు పాసెంజరు రద్దు చేయబడినది.

నెం. 429 మద్రాసు-గూడూరు పాసెంజరు గుమ్మిడిపూడి వరకు ప్రయాణము చేయును. అది గుమ్మిడిపూడి-గూడూరు సెక్షనులమధ్య రద్దు చేయబడినది.

నెం. 444, 447 పాసెంజరు రైళ్లు, రేణిగుంట - గూడూరు సెక్షనుల మధ్య రద్దు చేయబడినవి.

ఇతర రైళ్లు మామూలు ప్రకారమే ప్రయాణము చేయును.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

క్రీడారంగం

సోవియెట్ స్త్రీలకు వాలీబాల్ బిరుదు

ప్రపంచ పోటీల ఫలితాలు

రియోడిజెనిరో, నవంబర్ 14: సోవియెట్ స్త్రీల జట్టు గతరాత్రి యిక్కడ ప్రపంచం వాలీబాల్ ఛాంపియన్‌షిప్ సాధించింది. కడపటి పోటీలో బ్రాజిల్‌ను 3-1 గేములతో 13-15, 15-9, 15-5, 15-6 పాయింట్ల ప్రకారం ఓడించింది.

పాయింట్ల ప్రకారం జపాన్ స్త్రీలు తలపని తలంపుగా ద్వితీయస్థానం వహించారు.

స్త్రీల పోటీలలో వివిధదేశాలజట్లు పాల్గొన్న మ్యాచులు, గెలుపొందినవాటి, ఓడినవాటి సంఖ్య వరుసగా దిగువ తెల్పబడినవి :

రష్యా : 5-5-0 (పది పాయింట్లు)
జపాన్ : 5-4-7 (ఎనిమిదిపాయింట్లు)
చెకోస్లావాకియా : 5-3-2 (ఆరు పాయింట్లు)
పోలెండు, బ్రాజిల్ : 5-2-3 (నాలుగు పాయింట్లు)
అమెరికా 5-0-5 (ఒక్క పాయింటు అయినా సాధించలేదు)

పురుషులకు జరుగుతున్న పోటీలలో గతరాత్రి మ్యాచులఫలితాలివి : (మొదట పేర్కొన్నది గెలుపొందినట్లు)

జపాన్ : ఫ్రాన్సు 3-0 (15-14; 15-6; 15-9 పాయింట్లు)
హంగరీ : అమెరికా 3 2 (15-11, 8-15, 7-15, 15-4, 15-13 పాయింట్లు)
పోలెండు : బెనిజులా 3-0 (15-2, 15-10, 15-4 పాయింట్లు)

పురుషులజట్లు ప్రస్తుతపు స్థానాలు (పోటీచెసినవి, గెలచినవి, ఓడినవి, మొత్తం పాయింటు పాయింట్లు దిగువ తెల్పబడినవి)

రష్యా	8	8	0-16
చెకోస్లావాకియా, మనిలా	8	7	1-14
పోలెండు	9	6	3-12
అమెరికా, హంగరీ	9	4	5-8
బ్రాజిల్	8	4	4-8
జపాన్	9	2	8-4
ఫ్రాన్సు	5	1	4-2
బెనిజులా	9	0	9-0

విశ్వవిద్యాలయ కుస్తీపోటీలు

దేవనగరిలో ఏర్పాటు

దేవనగరి, నవంబరు 15 : నవంబర్ 18, 19 20 తేదీలలో యిక్కడ జరుగనున్న అంతర్విశ్వవిద్యాలయ కుస్తీపోటీలలో మొత్తం 15 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొంటారు.

ఉదయం, సాయంకాలం మ్యాచీలు నిర్వహించబడుతవి. గ్రీకో రోమన్ రీతిలో పోటీలు జరుగుతవి.

14 మైళ్ల ఈతపందెం

నియమదాస్ తిరిగి విజయం

కలకత్తా, నవంబర్ 14: హుగ్లీ జూబిలీ బ్రిడ్జినుంచి శ్రీరంపూర్ లోని హుగ్లీ బాబూఘాట్ వరకు 14 మైళ్ళకు నిన్న ఈతపందెం జరుగగా శ్రీ నియమదాస్ గెలుపొందారు. నిరుడుకూడా ఈయనే ప్రథమస్థానం వహించారు. భారతీలో ఈతపోటీలలో ఇదే సుదూరమైనది.

40 మంది పోటీలో పాల్గొనగా 17 మంది మాత్రమే గమ్యం చేరగలిగారు. శ్రీ జాన్ మూడు గంటల 47 నిమిషాల 26 సెకండులలో గమ్యంచేరారు.

సంగ్రహ వార్తలు

బొంబాయిలో సోమవారంనాడు యూరోపియన్ ఫుట్‌బాల్ పోటీలలో భారత జాతీయదళం జట్టు (బొంబాయి) జబల్‌పూర్ టీమును 4-1 గోటులతో ఓడించి రెండవ రౌండ్‌లో అడుగు పెట్టింది.

వచ్చే శీతవత్సరం శ్రీలంకకు స్త్రీల హాకీజట్టును పంపబలసిరిందని ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న సీలంకా స్త్రీలహాకీజట్టు నాయకురాలు చేసినఅభ్యర్థనను భారత స్త్రీల హాకీసంఘం అధ్యక్షురాలు ఆమోదించినట్లు న్యూఢిల్లీ వార్త.

డా॥ థియోడోర్ హెస్ మద్రాసు పర్యటన

మద్రాసు, నవంబరు 15 : పశ్చిమ జర్మనీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ థియోడోర్ హెస్ నవంబరు 16 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు భువనేశ్వరంనుంచి ఇక్కడికి వస్తారు. 17 వ తేదీ ఉదయం ప్రదర్శనశాలలను, సాంకేతిక విశ్వవిద్యాలయమును సందర్శిస్తారు. సాయంత్రం విశ్వవిద్యాలయంలో ప్రసంగిస్తారు. 18 వ తేదీన మహాబలిపురం, తిరువాన్మియూరు, కాంచీపురం వెడుతారు, 19 వ తేదీ సాయంత్రం మూర్స్‌మల్లర్ భవనంలో మద్రాసులోని జర్మన్ పౌరులను కలుసుకుంటారు.

భావనగర్ కాంగ్రెస్ మహాసభ

ప్రత్యేక ఆకర్షణలు

అహమ్మదాబాద్, నవంబర్ 14 : వచ్చే జనవరిలో భావనగర్ లో జరిగే 66 వ అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులకు, ప్రేక్షకులకు గిర్ అడవులనుండి తెచ్చిన సింహము ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.

"సమావేశ సందర్భంగా భావనగర్ లోని ప్రదర్శనా మైదానంలో, రాజరాత్ లోని భౌగోళిక, సాంస్కృతిక, వైజ్ఞానిక జీవితాన్ని విశదపరచే వివిధ రకాల ప్రదర్శనాశాలలను ఏర్పాటు చేయాలని గుజరాత్ ప్రభుత్వం ప్రతిపాదించినది." అని గుజరాత్ సమాచార శాఖ డైరెక్టరు శ్రీ షా పత్రికా విలేఖరులకు నేడు తెల్పారు.

ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల సంఘం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నది. కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఎగ్జిబిషనకు డిసెంబర్ 26-న ప్రారంభోత్సవం చేస్తారు.

బొంబాయి-పూనా

జనతాకు ప్రమాదం

బొంబాయి, నవంబరు 14: ఇక్కడికి 75 మైళ్లలోని ఖాండ్లాదగ్గర బొంబాయి, పూనా 309 జనతా ఎక్స్‌ప్రెస్ ఏకాండం కోచ్ పెట్టెలు రెంటి లంకె తెగిపోయినందున 7 సంవత్సరాల పిల్లవానికి తీవ్రంగాను, ఇద్దరు వయస్సుమల్లిన స్త్రీలకు స్వల్పముగాను దెబ్బలు తగిలినట్లు కేంద్ర రైల్వే అధికారులు ప్రకటించారు. గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. జనతా ఎక్స్‌ప్రెస్ 50 నిమిషాలు ఆలస్యంగా పూనా చేరింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

గురువారం, నవంబరు 17

హైదరాబాద్-(ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-40 భక్తిరంజని, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-15 హిందీ వా. 8-30 ఇండియన్ మార్స్‌టూయన్స్, 8-35 హిందూస్తానీ సంగీత పరిచయము.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-30 (విజయవాడనుండి రిలే) 2-00 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉర్దూ వా. 2-30 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 (విజయవాడనుండి రిలే)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాఠి శ్రోతలకు, 7-15 ముజాదిద్ నియాజీ, నిర్మలాదేవి, 7-30 ప్రసంగం. డా॥ పి. శ్రీనివాసాచారి, 7-45 రాగం, తానం, పల్లవి, 8 30 కడపటి వార్తా వాహిని, 8-40 ఢిల్లీ వలె, 9-15 ఉర్దూలో వా. 9-30 (మద్రాసునుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె,
30-86 మీటర్లు
మ॥ 12-30 ఎ వలె, 1-00 కర్ణాటక గాత్రసంగీతం, 1-30 ఎ వలె, 2-10 వాద్య సంగీతం, 2-20 కర్ణాటకగాత్ర సంగీతం, 3-45 ఎ వలె.

60.12 మీటర్లు

సా॥ 6-00 ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఎ వలె, 9515 లలిత్ సంగీత్ : వి. పరళ, 9-30 ఎ వలె, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని 7-15 మేక్ బిలీవ్ సాంగ్స్ వాద్యస్వరం 7-45 సంగీత శిక్షణ 8.15 హిం. వార్తలు.

మ॥ 12-30 (హైదరాబాద్ నుండి రిలే) 1-00 షేక్ బికార్ స్టాంగ్ వాద్యస్వరం 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు.

సా॥ 3-30 మైసూర్ టి. చౌడయ్య: వయోలిన్ 3-45 మాధ్యమిక పాఠశాలకు 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-35 హైదరాబాద్ (ఎ) వలె 7-45 (మద్రాస్ నుండి రిలే) 8-30 ఢిల్లీ వలె 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 (మద్రాస్ నుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-16 త. వా. 7-30 జి. సీత 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1-00 మహిళా మండలి 1-30 గానమంజరి 1-40 హిందీ వా. 1-50 గీతిమంజరి 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తెలుగు).

సా॥ 5-30 కె. వి. సుబ్బయ్య : నాదస్వరం 6-05 ప్రాంతీయ రేడియోగళి 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-40 ప్రసంగము (తమిళము) 7-45 (తిరుచ్చినుండి రిలే) 8-30 ఢిల్లీ వలె 9-00 జి. కృష్ణమూర్తి 9-30 (తిరుచ్చినుండి రిలే) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళము) 12-30 ఎ వలె 1-00 కదంబం 1-40 గానమంజరి 2-00 మధుర గీతం 2-10 ఎ వలె.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతము 6-50 స్థానిక ప్రకటనలు 6-05 ఎ వలె 6-20 రాజం సైద్యనాథన్ 7-15 వీణ, క్లారినెట్ 7-45 ఎ వలె 8-30 శ్రోతలు కోరిన పాటలు 9-15 గ్రంథ ఎమ్ పి. 9-25 వాద్య సంగీతం 9-30 జాతీయ నాటక కార్యక్రమము (తెలుగు) 10-30 ప్రసార సమాప్తి.

ప్రభుత్వ సహాయం కోరడం పన్ను లెక్కువ చెయ్యమనడమే

బనగానపల్లి ఎక్స్‌టెన్షన్ బ్లాక్‌లో శ్రీ పిడతల రంగారెడ్డి ప్రసంగం

కర్నూలు, నవంబరు 11 : "పంచాయతీ సమితులు అడవంగా ప్రభుత్వము నుండి ధనం కావాలని కోరితే పరోక్షంగా ప్రజలపై పన్నులు అధికంగా వేయమని కోరడమే" అని ప్రణాళిక శాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గత 9 న బనగానపల్లి బ్లాక్ ఎక్స్‌టెన్షన్ బ్లాకును ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ అల్లూరి కూడా ఈ సభలో పాల్గొన్నారు.

ప్రార్థనానంతరం బనగానపల్లి నాన్ బ్లాకు అధ్యక్షులు శ్రీ కె. మద్దిలేటి రెడ్డి నాయకులకు స్వాగతం చెప్పారు.

బనగానపల్లి మూడు ఫీర్కాలతో, 60 వేల జనాభా; 35 పంచాయతీలుగల సబ్ తాలూకా బనగానపల్లికి (బ్లాక్ ఎక్స్‌టెన్షన్ బ్లాకుగా ఏర్పరచినందులకు శ్రీ రెడ్డి సంతోషాన్ని తెలియజేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ జి. నారాయణ కెట్టి బనగానపల్లి చరిత్రను గూర్చి మాట్లాడారు. బనగానపల్లి 1949 లో ఇండియా రిపబ్లిక్‌లో చేరినది. 1952 లో సబ్ తాలూకాగా పరిగణింపబడినది అని ఆయన అన్నారు.

అటుపిమ్మట శ్రీ రంగారెడ్డి ప్రారంభిస్తూ ఇలా అన్నారు.

"ఈ బ్లాకువల్ల కేవలం సామాజికాభివృద్ధి లోనేగాక, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోకూడా బ్లాకు మొత్తంగా సమగ్రమైన పరిశీలన సాగించి మరింత విస్తృతంగా, త్వరితంగా గ్రామీణ పరిస్థితులలో గొప్ప మార్పు తీసుకొనగలరని ఈ బ్లాకు ఏర్పరిచాము. ఇప్పుడు రు. 18,800 లలో ఈపని ప్రారంభం అవుతున్నది. తర్వాత దాదాపు రు 20 లక్షలు ఖర్చుపెట్టగలరు. ప్రస్తుతము అభివృద్ధి విశేంద్రీకరణ జరుగడమువల్ల ఏ గ్రామానికి ఆ గ్రామవాసులే పనులు తొందరగా చేసుకొనవచ్చును అని శ్రీ రంగారెడ్డి తమ ప్రసంగంలో వివరించారు.

రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణము లను గురించిగూడా శ్రీ రంగారెడ్డి మాట్లాడారు. పోచంపాడు, పంకిడూరు ప్రాజెక్టు నిర్మాణాన్ని గురించి చెప్పారు. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 15 శాతము వున్నదని, మనప్రక్క రాష్ట్రాలైన మైసూరులో 40 శాతము, మద్రాసులో 50 శాతము వాడకం అవుతున్నదని, దేశం మొత్తంలో 30 శాతమే వాడకం అవుతున్నదని, కొబ్బట్టి శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మిస్తే దాదాపు రీలక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని చెప్పారు.

"గ్రామాలలో ప్రతిది అభివృద్ధి జరగాలంటే, ముఖ్యంగా ప్రజలు శ్రమదానం చెయ్యాలని వస్తుదానంగా, భూదాన రూపంగా, విరాళ రూపకంగా సహకరించాలి. గతి నవంబరు ఒకటవ తేదీన పంచాయతీ రాజ్య ప్రథమ వార్షికోత్సవము జరిపిన సందర్భంలో దాదాపు రాష్ట్రంలో పదివేల గ్రామాలు పాల్గొనడమేగాక అధికంగా రు. 3 కోట్లు పనులలో ప్రజలనుండి ఒక కోటి రూపాయలు వచ్చింది. కొబట్టి మీరుకూడా ప్రభుత్వము రు. 20 లక్షలిస్తే, మీరు రు. 20 లక్షల పనిని చేస్తే రు. 40 లక్షల పని జరుగుతుంది" అన్నారు.

అటు పిమ్మట ఇరిగేషన్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడారు. "ముఖ్యంగా పంచాయతీ సమితి ప్రాంతంలో నిరుద్యోగుల సంఖ్యను కనుగొని; వారికి ఆర్థికాభివృద్ధి జరిగేందుకు ప్రధానంగా కృషి చేయాలి. సమితి అధ్యక్షులు; జిల్లా కలెక్టరు ఆంగ్లములోనే వినతిపత్రాలను చదువడము శోచనీయము" అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తన అధ్యక్షోపన్యాసంలో ఇలా తెలియజేశారు: "ఈనాడు ప్రణాళిక మంత్రి శ్రీ రంగారెడ్డి బ్లాకు 'జ్యోతి'ని వెలిగించడములో అర్థమేమంటే, మీ అభివృద్ధి కార్యక్రమాలు 'అమరజ్యోతి'గా వెలుగడము; మరి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చెప్పినట్లు తెలుగు భాష సర్వజనరంజకంగా వుంటుంది. ప్రతివారు పరస్పర సహకారాలతో తమ తమ గ్రామాలను అభివృద్ధి జేసుకోవాలి. శ్రీ పెంజేకంటి వెంకటసుబ్బయ్య కృషిఫలితంగానే బనగానపల్లి అన్నివిధాల లాభపడుతున్న విషయము మరువరాదు."

ప్రారంభంలో శ్రీ పెంజేకంటి వెంకటసుబ్బయ్య, శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీనివర్తి వెంకటసుబ్బయ్య జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి విషయాలను సమీక్షించారు.

శ్రీ జి. రామసుబ్బారెడ్డి వందన సమర్పణంతో సభ ముగిసింది.

బనగానపల్లి తాలూకా కాంగ్రెసు సంఘం, పరిచాయతీబోర్డు స్వాగత పత్రాలను సమర్పించారు. వాటిలో ఇలా వున్నది: బంగానపల్లి సబ్ తాలూకాను పూర్తి తాలూకాగాను, ప్రత్యేక నియోజకవర్గంగాను ఏర్పాటు చేయాలి. ఇక్కడ ఫలపరిశోధన కేంద్రాన్ని స్థాపించాలి.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ పి. రంగారెడ్డి కర్నూలు నుండి బనగానపల్లికి రోడ్డు నిర్మించాలని ప్రజలు ఘనమైన స్వాగతం తెల్పారు. (బ. వి.)

కర్నూలులో మంత్రులకు ఘనస్వాగతం

కర్నూలు, నవంబరు 11: ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ప్రణాళిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, ఇరిగేషన్‌మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు కర్నూలు రైల్వేస్టేషన్‌లో ఘనమైన స్వాగతమివ్వబడిన వారిలో జిల్లాకలెక్టరు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు కలరు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, సభ్యులు కూడా వున్నారు.

'ప్రాథమిక విద్య జాతీయ విధానంలో భాగం కావాలి'

—రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 14: దేశావసరం, పరిస్థితులకు అనుగుణ్యమైన ప్రాథమిక విద్య మనము వాంఛిస్తున్న బోధనా పద్ధతికి తగినట్లుగా ఉంటుందని భారత రాష్ట్రపతి శ్రీ ప్రసాద్ నేడిక్కడ చెప్పారు.

"పరింపు లేక ప్రాథమిక విద్య వెనుకబడింది. ఇప్పుడో అప్పుడో ప్రాథమిక విద్య ప్రయోగాత్మక దశ నుండి బయటపడి జాతీయ విధానంలో తప్పక ఒక భాగమవుతుంది. గనుక ప్రాథమిక విద్యాభిమానులు నిరుత్సాహపడరాదు." అని శ్రీ ప్రసాద్ చెప్పారు

'జామియా మిల్లియా' 40 వ వార్షికోత్సవ సందర్భంగా ఉపన్యసిస్తూ ప్రాథమిక విద్య పైకి వచ్చేందుకు దేశంలోని పరిస్థితులు అటంకాలవుతున్నవి. ప్రస్తుత విద్యావిధానం కంటే ఇదే మంచిదని, దేశానికి తగ్గదనే ఉద్దేశముతో మహాత్మా గాంధి ప్రాథమిక విద్యను నిర్ధారించారు. 25 ఏండ్ల క్రితం ఈ విషయమై మహాత్మాగాంధి చెప్పిన ప్రతిమాట నేటికీ ఆచరణ యోగ్యంగా ఉన్నది

భారత్‌లో ఏ విద్యా విధానమైనా, దానికయ్యే ఖర్చులో కొంతి భాగమైన అదే భరించాలి. ఇందుకు ప్రాథమిక విద్యకు స్తోమత ఉన్నది అన్నారు.

ఆర్థిక వ్యవహారాల సలహా సంఘం

కొందరు సభ్యులు

న్యూఢిల్లీ, నవంబర్ 14: తిరువాన్కూర్-కొచ్చిన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. గోవిందమీనన్, ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ మథూర్ (రాజస్థాన్) తృతీయ ఆర్థిక వ్యవహారాల సలహాసంఘం సభ్యులుగా నియమితులైనారని నేడిక్కడ తెలిపింది.

వీళ్లిద్దరి పేర్లు బీహారు హైకోర్టు జడ్జి పేరు రెండు మూడురోజుల్లో అధికారికంగా ప్రకటిస్తారు. శ్రీ జి. యల్. మెహతా పై సంఘాధ్యక్షుడుగాను, శ్రీ జి. ఆర్. కామత్ కార్యదర్శిగను నియమితులైనారు.

మద్రాసు, నవంబరు 15 : రివిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. కైవార్ ను శ్రీ సత్యవాగీశస్థానే మద్రాసు విద్యుచ్ఛక్తిమండలి అధ్యక్షుడుగా నియమించారు. వీరు రెండు సంవత్సరాలు ఈ పదవిలో వుంటారు.

మార్కెట్ ధరలు

తాడేపల్లిగూడెం మార్కెట్

తాడేపల్లిగూడెం, నవంబరు 13 :

ధాన్యం, బియ్యం ధరలు నేడీ విధంగా యున్నవి:

స్థానికంగా ధరలు: ధాన్యం 166 పౌన్లు.

బపంగి	రూ.	22-75
అక్కుళ్లు		27-50
సన్నకృష్ణ కొటాకులు	28-50	29-00
బంగారుతీగలు	28-50	29-00
కిచిడి సాంబాలు		31-50
బుడమ		20-50

యోగుమతి ధరలు: పచ్చిబియ్యం: [164 పౌన్లు సంచితో సహా.]

బపంగి	39-00
అక్కుళ్ళు	44-50
సన్నకృష్ణ కొటాకులు	47-00

కావలెను
ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, చిత్రపత్రిక, భారతులను వారి స్వంతబాధ్యతపై విక్రయించుకొనుటకు స్టాల్ హెండర్లు కావలెను

ఊరు	జిల్లా
విజయనగరం	అనంతపూర్
వికారాబాద్	హైదరాబాద్

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

కాన్‌టాక్
గర్భనిరోధక మాత్రలు
కుటుంబ నియంత్రణకు
ఖర్చు చాలా తక్కువ
వైద్యుల సలహాప్రకారం వాడాలి
FSST 52
స్కిన్ ఫ్యాన్సీ స్ట్రీట్ & కంపెనీ లిమిటెడ్



నాతల బద్దలై పోతుందెను
అనోడిన్
కూత్ర ఒకటి వేసుకొంటే బాధ తగ్గి పోయింది అని దినంలో ఒకటి రెండు పర్యాయములు వేసుకొనుచున్నారు ఈ సంగతి నివారణ నిస్తుంది
ANODIN
కర్తకు వివరములకు
Janta Pharmaceutical Works
16, Krishna Street, Madras-2

దేశదేశాల బాలలతో నెహ్రూ కాలక్షేపం

న్యూఢిల్లీ, నవంబరు 14 భారతప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా నేడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్ హాలులో దేశదేశాల బాలబాలికలు గంటసేపు వినోద ప్రదర్శనలు జరిపారు. భారత్, రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, శ్రీలంక "భాదిపారులు" జరిపిన సంగీత నృత్య వినోద కార్యక్రమాలను నెహ్రూయే స్వయంగా చూచి ఆనందించారు

చాచా నెహ్రూకు పిల్లలూ, పిల్లలకు భారతపెద్దా కానుకలు సమర్పించారు

"నా చిన్నతనం ఇంత మధురంగాడు. అప్పుడు నాకు ఆటా పాటా డ్యాన్సు గురించి ఎవ్వరూ చెప్పనేలేదు" అని శ్రీ నెహ్రూ బాలలతో ముచ్చటిస్తూ అన్నారు.

బొంబాయి

సుమారు 4 వేలమంది బాల బాలికలు సెయింట్ జేవియర్సు కళాశాల ఆవరణలో జరిగిన ప్రదర్శనలలో పాల్గొన్నాక తరువాత మిఠాయి పంచారు 15 వేలమంది బాల బాలికలు విన్యాసాలు చేశారు

కలకత్తా

నగరంలో 12 చోట్ల చాచా నెహ్రూ జన్మదినోత్సవాన్ని పిల్లలు తమ ఉత్సవంగా జరుపుకున్నారు వ్యాయామ ప్రదర్శనలు చేశారు ఆకాశవాణి కలకత్తా కేంద్రం ప్రత్యేక కార్యక్రమం ప్రసారంచేసింది

నాగపూరులో బాలల దినోత్సవం

నాగపూర్, నవంబరు 14 రాజభవన్ ఎస్టేటులో నిర్మించిన బాలల విహార కేంద్ర ప్రారంభోత్సవంతో నాగపూరులో నేటి ఉదయం బాలల దినోత్సవాలు ప్రారంభమయ్యాయి

మహారాష్ట్రగవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ విహార కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ "1957 లో భారీగా వున్న నిధులతో బాలల విహార కేంద్రంగా మార్చడము మంచిదని గవర్నర్‌కు శ్రీ నెహ్రూ సూచించారు నేను శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంగా ఈ విహార కేంద్రానికి ప్రారంభోత్సవం చేయడం నాకు మహదానందం" అన్నారు

మధుర బాలలవుత్సవాలు

మధుర, నవంబరు 14 ఇరవై వేలమంది పారిశ్రామిక పిల్లలు ఇవ్వాళ మధురలో చాచా నెహ్రూ 71 వ జన్మదినోత్సవం అతి ఉత్సాహంతో జరిపారు

రెండు వేలమంది బాలబాలికలు రంగురంగుల దుస్తులు ధరించి సమూహ నిన్యాసాలు చేసి అనేక వినోద కార్యక్రమాలను ప్రదర్శించారు

గోరిపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన పదేళ్ల బాలిక వుత్సవాలకు అధ్యక్షతవహించి ప్రధానమంత్రి నెహ్రూ జీవితి విశేషాలను వివరించింది

అంతకు పూర్వము చక్కగా అలంకరించబడిన శ్రీ నెహ్రూ చిత్రపటమును ఊరేగించారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు

ప్రధానమంత్రి నెహ్రూ దీర్ఘ ఆయురారోగ్యమునకై మీనాక్షీ దేవాలయంలో ప్రత్యేక అర్చనలు జరిగాయి ఈ అర్చన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు శ్రీ ఎస్ స్వామినాథన్, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్ పేరుమాళ్ పాల్గొన్నారు.

అమెరికా లోహమందసం

వాయుమార్గంలో జయప్రదంగా పటివేత

వాండెన్‌బర్గ్ విమాన కేంద్రం, నవంబరు 14. మొన్న ప్రయోగించిన సైనిక గూఢచారి ఉపగ్రహంనుంచి విడివడిన లోహమందసాన్ని నేను సైనికదళం వాయుమార్గంలోనే జయప్రదంగా పట్టుకోగలిగింది ఇలా బాక్స్‌కార్ సహాయంతో పట్టుకోవటం ఇది రెండవసారి

ఈ లోహమందసం 300 పౌనుల బరువుగలది. బంగారపు పూతతో కలిగి వున్నది దీని పారాచ్యూట్‌ను బాక్స్‌కార్ పట్టుకున్నది ఇది ఉపగ్రహం 31 వ పరిభ్రమణంలో జరిగింది.

లోకసభ శీతాకాలం సమావేశం

మొదటి రోజు ధోరణి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 4 ఇంత ఉదయము ప్రారంభమైన లోక్‌సభ శీతాకాలపు సమావేశము చప్పగా వుంది ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ జన్మదినోత్సవంకూడా ఇవాళే అయినందున శ్రీ నెహ్రూ లోకసభలో ప్రవేశించగానే సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు

సాంప్రదాయి ప్రకారంశ్రీ నెహ్రూ సభ్యులవద్దకు, పార్టీ నాయకులవద్దకు వెళ్ళి కరచాలనం చేశారు

అనుకున్నటుగానే మొదటి రోజున అనేక విధము తీర్మానాలు రావటం, వాటిని చాకచక్యముగా క్రమవిరుద్ధం లేకుండా సభాపతి త్రోసివేయటం జరిగింది. పంజాబ్ అస్సాం సమస్యలు వచ్చినప్పుడు సభ కొంచెము చిలాకీగా వుండేవచ్చు వానిని ఇవాళ రాకుండా చూచారు భారతి పాకిస్తాన్ వప్పందము ధృవీకరణపై స్వల్పముగా ఉద్రిక్తమైనే అవవచ్చు ఈ బిల్లును ప్రధానమంత్రే ప్రతిపాదిస్తారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, తమ లండన్, వాషింగ్టన్ పర్యటనసూర్చి ప్రకటన చేసినప్పుడు కమ్యూనిస్టులు పాతపాట పాడతారు

మాస్కోనుంచి ఉప్పు అందలేదేమో-బ్రిటిష్ రాణి పర్యటనసూర్చి కమ్యూనిస్టుల గోల ఇంకా ప్రారంభం కాలేదు.

ప్రజాసోషలిస్టుపార్టి నాయకత్వము భారం తొలగించుకున్న ఆచార్య కృపలానీ చాలా ఉత్సాహంగా కనిపించారు

రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలు

ఎలిజబెత్ రాణికి ప్రత్యేక సౌకర్యం

న్యూఢిల్లీ, నవంబరు 14. రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలను తిలకించడానికి రాష్ట్రపతివెంట ఎలిజబెత్ రాణికూడా వేచుతుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో శ్రీ ఇంద్రజిత్ గుప్తకు తెలియజేశారు

రాష్ట్రపతివెంట ప్రత్యేక శకటంలో వెళ్ళే ఈహోదా గౌరవం ఇకముందు అన్ని రాజ్యాధి పేతలకు కల్పించబడగలదని వెల్లడించారు

చైనా-బర్మా సరిహద్దు ఒప్పందం:

నెహ్రూతో చర్చలపై ఉను వెల్లడి

అమెరికా విమానాల రహస్య యానం: బర్మా ప్రధాని వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబర్ 14 చైనా-బర్మా సరిహద్దు ఒప్పందానికి సంబంధించిన ఒకటి రెండు అంశాలను భారత ప్రధాని నెహ్రూకు తాను వివరించినట్లు బర్మా ప్రధాని ఉను నేడిక్కడ వెల్లడించారు.

పార్లమెంటులోని కాంగ్రెస్‌పార్టి పార్లమెంటు భవనంలో చేసినవిందులో పత్రికా ప్రతినిధుల ప్రశ్నలకు బర్మా ప్రధాని జవాబిస్తూ ఈఅంశాలను ముందు తనపార్లమెంటులో వెల్లడి చేయ్యవలసి వున్నదని, ఈలోగా యిక్కడ లైట పెట్టరాదు భావ్యంకాదనిఅన్నారు చైనా భారతి సరిహద్దు సమస్యతో దీనికి సంబంధంలేదని ప్పష్టపరిచారు

గూఢచారులను దిగవిడ చేందుకు, ఆయుధాలు జారవిడిచేందుకు బ్యాంగ్‌కాక్‌నుంచి బయలుదేరిన అమెరికా విమానాలు బర్మామీదుగా కాని, చైనామీదుగా కాని పోయి చైనా-భారత్ సరిహద్దుదాటి చైనాలోపలికి బాగా చొచ్చుకొని పోయినవని, తమ పని ముగిసినపమ్మట అదేమార్గంలో బ్యాంక్‌కాక్‌కు తిరిగివెళ్ళినవని చైనా ఒక "నోట్"లో వెల్లడించిన విషయం గురించి ఒక విలేఖరి ప్రస్తావించగా చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లైకూడా తనతో ఇలాగే అన్నారని, బర్మా సరిహద్దులోని గస్తీదళాలు దురాక్రమణ జరుపుతున్న విమానాలు ఏ దేశానివో కనుగొనలేకుండా వున్నారని ఉను జవాబిచ్చారు ఆ విమానాలు చాలా ఎత్తుగా వెళ్తున్నవన్నారు

శ్రీ నెహ్రూను బర్మాకు ఆహ్వానించారా? అని ఒకరు ప్రశ్నించగా "నాకూ, వారికీ ఆహ్వానాలే అక్కరలేదు రాదలచుకొన్నప్పుడు నిక్షేపంచా రావచ్చు" అని బర్మా ప్రధాని జవాబిచ్చారు

నగరాలలో నీటిసరఫరా

శ్రీ కర్మార్కర్ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 14 "దేశంలో స్వయంపోషకమైన నగర నీటిసరఫరా, మురికినీట పారుదల ప్రాజెక్టులను అభివృద్ధిపరచాలి. సాధ్యమైనంతవరకు ఇందుకు ప్రజలనుండ డబ్బు వసూలు చేయవచ్చు" అని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కర్మార్కర్ నేడిక్కడ పునరుద్ఘాటించారు

ప్రజారోగ్యశాఖ ఇంజనీర్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ కర్మార్కర్ ఇలా అన్నారు

"మొదటి ప్రాంతీయ నీటి సరఫరా, మురికినీటి పారుదల పథకాలను పైన పేర్కొన్న ప్రాజెక్టుల పథకాలను తృప్తికరంగా అమలు జరుపుటకు తగిన ఆర్థిక ఆధారాలను కనుక్కోవటం క్లిష్టమైనది రు 1800 కోట్ల ఖర్చుతో (సాలుసరి ఖర్చు రు 50 కోట్లు 24 ఏండ్ల కార్యక్రమాన్ని గత సమావేశం సూచించింది కాని ఇందుకుగాను మూడవ ప్రణాళికలో కేటాయించిన మొత్తమంతకూడా రు 78 కోట్లు మాత్రమే అందుకు స్వయంపోషక పద్ధతి (ఈ ప్రాజెక్టుల విషయంలో) అవసరమైనది"

"విధులను మరవకూడదు"

పత్రికారచయితలకు మురార్జీ హితవు

న్యూఢిల్లీ, నవంబరు 14 పని తొందరలో ప్రజలపట్ల తమ బాధ్యతలను పత్రికారచయితలు చిరిపోగూడదని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ఉదాత్తమైన వృత్తి ప్రజాసేవ ఇతరులకు చేయవచ్చిన తమ విధిని నిర్వహించాలని సూచించారు

"యు ఎస్ న్యూస్ అండ్ వరల్డ్" అనే పత్రికలో జరిపిన కాఫీ గెట్ టాగెథర్ సభలో శ్రీ జాన్సన్ ఇంకా యిగా అన్నారు

"సోవియట్ రష్యా యుద్ధాన్ని ప్రారంభిస్తుందని—ఏదో పొరపాటు అంచనాలు చేసుకుంటే తప్ప—నేను అనుకోను నిజానికి నా అందోళనంతా చైనా గురించే అయితే ఆగ్నేయాసియాలో చొరబడటానికి చైనా వచ్చే 10 ఏండ్లలోనూ పెద్దదయ్యే ప్రయత్నించదు. ఒక వేళ ప్రయత్నిస్తే మనకది సవాలు కాగలదు పైగా రష్యాకు కూడా అది పెద్ద చిక్కే అవుతుంది."

"వచ్చే రెండు మూడేళ్ళలో చైనా అణ్వస్త్రాలు సంపాదించుకోగలగు అయినా పదేళ్ళవరకు కమ్యూనిస్టు ప్రపంచంలో రష్యాదే పైచేయిగా వుంటుంది."

మశూచి నిర్మూలన కార్యక్రమం

16 పథకాలకు 33 లక్షలు మంజూరు

న్యూఢిల్లీ, నవంబరు 14 కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి కర్మార్కర్ ప్రపంచ ఆరోగ్యసంస్థ ఏర్పాటుచేసిన ప్రాంతీయ ప్రతినిధుల సమావేశంలో ఈ సంవత్సరం ఏప్రిల్ నుంచి అన్ని రాష్ట్రాలలోను 16 మశూచి నిర్మూలన ప్రయోగాత్మక పథకాల అమలుకు రు 33 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు

ఈ సమావేశంలో 18 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారు

సమితినుంచి నిష్క్రమణ: బెల్జియమ్ కొత్త బెదిరింపు

మొబుటు దళాలచే సమితి ఆజ్ఞధిక్కరణ: కొందరి తిరుగుబాటు

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, నవంబర్ 15 ఐక్యరాజ్యసమితి అధికారులు కాంగోలో బెల్జియమ్ పాత్రపై విమర్శలు మానకపోయినట్లయితే సమితినుంచి బెల్జియమ్ వైదొలగగలదని బెల్జియమ్ విదేశాంగ మంత్రి శ్రీ పియరీ వైనీ బెదరించారు.

శ్రీ వైనీ పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ బెల్జియమ్ ప్రభుత్వంపై సూచన చేసి వున్నట్లుకూడా వెల్లడించారు.

కాంగోనుంచి వలస భారత మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 15 కాంగోలో కల్లోలం ప్రారంభమైనలగాయతు దాదాపు 22 మంది భారతీయుల హిళలు పిల్లలు స్వదేశానికి తిరిగివచ్చారు.

నిన్న లోక్‌సభలో విదేశీ వ్యవహారాలశాఖ పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ సాదత్ అలీఖాన్ పై విషయాన్ని వెల్లడించారు

కాంగోలో అశాంతి చల్లారి వీరు తిరిగీ అక్కడకు వెళ్ళివచ్చునట.

సమితి ఆజ్ఞధిక్కరణ

కివూలో మొబుటూ దళాల ప్రవేశం

లియోపాల్‌విల్లె, నవంబరు 15 తమ అనుమతిలేనిదే సాయుధదళాలను పెద్దపెట్టున తరలించరాదనే ఐక్యరాజ్యసమితి అధికారుల ఉత్తరువును ధిక్కరించి 200 మంది కాంగో సైనికులు కివూ రాష్ట్రంలో ప్రవేశించినట్లు అధికారపూర్వకంగా తెలియవచ్చింది

మొబుటూ ఉత్తరువుల ననుసరించి వారా చర్య తీసుకొన్నారు.

లుమంబా ప్రభుత్వంలో ఉపప్రధాని శ్రీ అంబోలో ప్రస్తుత పరిస్థితులు గా కివూలో వుంటున్నట్లు తెలిసి అయనను పట్టుకొనడంకోసం మొబుటూ దళాలు వెళ్ళినట్లు తెలియవచ్చింది

ఈ విషయమై ఇక్కడి ఆసియా-ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు సమితికి తెలియపరిచారు

లియోపాల్‌విల్లే, రాష్ట్రగవర్నరును విగుదల చెయ్యడం వ్యతిరేకించిన సైనికులు కొందరు రాజధానిలోను, ఇంకా ఫిస్విల్లి, మటాడీలలో కొంగోలు మొబుటూకు ఎదురుతిరిగినట్లు తెలియవచ్చింది

కాంగోలో సమితి ప్రత్యేక రాజకీయ ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్, మొబుటూ లేదీలకంటె ముందు మధ్యలో యిక్కడ ఉన్నారు.

ఇంగ్లండుకు సరుకుల రవాణా

బొంబాయి, నవంబరు 14 భారత విమానయాన సంస్థవారు ఇవాళ భారత్-ఇంగ్లండు మధ్య సరుకులను చేరవేసే విమాన సర్వీసుకు ప్రారంభోత్సవం జరిపారు

'ఫ్లయింగ్ షెర్పా' అని నామకరణము చేసిన ఈ విమానము బొంబాయినుంచి కలకత్తా, ఢిల్లీ, బేరూట్, రోం, ఫ్రాంక్‌ఫర్టులమీదుగా లండన్ వెడుతుంది ఎయిర్ ఇండియా, అమెరికన్ ఎయిర్ లైన్సుతో కలిపి 1958 నవంబరు 15 నుంచి సరుకుల విమాన రవాణాను చేస్తున్నారు 1959 60 లో దాదాపు 28 లక్షల కిలోగ్రాముల సరకులను రవాణా చేశారు.

సోషలిస్టు సభ్యుల తీర్మానాల త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబర్ 14 ఉత్తరప్రదేశ్‌లో రాజ్యాంగం విఫలం కావడం గురించి, కర్నల్ హత్య కేసులో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుగురించి సోషలిస్టు సభ్యులు నేడు లోకసభలో తెచ్చిన విరామ తీర్మానాలను సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ త్రోసిపుచ్చారు

ఆగ్నేయాసియాపై చైనా దాడి సంభవం

చెస్టర్ బౌల్స్ అభిప్రాయం

వాషింగ్టన్, నవంబరు 14 ఆగ్నేయాసియాలో చమురు, బియ్యం, సమృద్ధిగా లభిస్తున్నందున ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా ఎప్పటికయినా దాడి చేయవచ్చని, అమెరికా త్రోత్తి ప్రభుత్వంలో స్థానం లభించగలదని అనుకుంటున్న శ్రీ చెస్టర్ బౌల్స్ నేడు తమ భయాందోళనలు వెల్లడించారు

"యు ఎస్ న్యూస్ అండ్ వరల్డ్" అనే పత్రికలో జరిపిన కాఫీ గెట్ టాగెథర్ సభలో శ్రీ బౌల్స్ ఇంకా యిగా అన్నారు

"సోవియట్ రష్యా యుద్ధాన్ని ప్రారంభిస్తుందని—ఏదో పొరపాటు అంచనాలు చేసుకుంటే తప్ప—నేను అనుకోను నిజానికి నా అందోళనంతా చైనా గురించే అయితే ఆగ్నేయాసియాలో చొరబడటానికి చైనా వచ్చే 10 ఏండ్లలోనూ పెద్దదయ్యే ప్రయత్నించదు. ఒక వేళ ప్రయత్నిస్తే మనకది సవాలు కాగలదు పైగా రష్యాకు కూడా అది పెద్ద చిక్కే అవుతుంది."

"వచ్చే రెండు మూడేళ్ళలో చైనా అణ్వస్త్రాలు సంపాదించుకోగలగు అయినా పదేళ్ళవరకు కమ్యూనిస్టు ప్రపంచంలో రష్యాదే పైచేయిగా వుంటుంది."

ప్రకటన
ది నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (మద్రాసు)
ప్రైవేట్ లిమిటెడ్
(15, బ్రాడీస్ రోడ్డు - మద్రాసు-18)
వారు
లఘు పరిశ్రమలవారిచే తయారు చేయబడిన వస్తువుల ప్రదర్శన కొరకు
ది ఆల్ ఇండియా యిండస్ట్రియల్ అండ్ కమర్షియల్ ఎగ్జిబిషన్ లో
(1 1-1961 తేదీనుండి మద్రాసు ఐలెండ్ గ్రౌండ్స్ లో జరుగనున్నది)
ఒక పెవిలియన్ తీసుకొనుచున్నారని తెలుప సంతసించుచున్నారు
తమ తయారీలను ప్రదర్శింపగోరు లఘు పరిశ్రమదారులు
వివరాలకు పై అడ్రసునుండి పొందవచ్చును

వ్యవసాయమునకైనా
లేక
పరిశ్రమకైనా
ఉపయోగించుటకు ఉత్తమమైన మోటారు స్పార్క్స్
ఉత్పత్తిదారులు
భాట్లిబాయ్ అండ్ కంపెనీ
ప్రొప్రయిటర్లు బోగాల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
ఎలక్ట్రికల్ డివిజన్, బొంబాయి-1
బ్రాంచీలు: 3-153 బ్రాడీస్ మద్రాసు
5/355 అవినాశి రోడ్డు కోయంబుత్తూరు
SISTA S B 183

టిక్-20
ఒక టాప్-ఫైసన్ ఉత్పత్తి.
నల్లులను చంపును

స్త్రీల చిటుకు ఆహ్లాదకరమైనదే!
శ్రీ అంబాళ్
ఆఫీసర్స్ ముక్కుపొడి
తయారు చేయువారు
శ్రీ అంబాళ్ & కంపెనీ,
పిట నెం 8, మద్రాసు 1

వస్‌మోల్
తెల్ల వెంట్రుకలను నిగనిగలాడే నల్ల వెంట్రుకలుగా మారు
కాస్మెటిక్‌గా తయారైన యీ వస్‌మోల్ నందు యేక సూత్రముతోనే వెంట్రుకల నల్లదనము, వత్తు, పొడవు మరియు మెరుపు కలిగించు అద్భుతమైయున్నవి-అయినప్పటికీ మంచి రకం హెయిర్ డై కంటే అధిక ఖరీదు కాదు.
వస్‌మోల్
మాత్రప్రకారం వెంట్రుకలకు నల్ల వర్ణము
రెండు రూపములలో-పొడవుగా మందు పొడిగాను హెయిర్ డైగాను లభించును.
తయారుచేయువారు
హైటెక్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్
పోస్టు బాక్సు నెం 1192 బొంబాయి 1
Vasmol
ఉచితమైన బహుమానము
వాస్‌మోల్ ప్రతి సీసాతో ఒక సొగసైన దువ్వెన యివ్వబడుతుంది ఈ బహుమానము అక్టోబరు మరియు నవంబరు 1960 లో లేక స్టాకు ఉన్నంత వరకు లభిస్తుంది
NATIONAL V 768 TEL

సంచార తపాలు ఆఫీసును
అత్యవసర సందర్భాలలోనే వినియోగించుకోండి
అర్జంటుగా సంపవలసిన తపాలుకొనమనే సంచార తపాలు ఆఫీసు పద్ధతి మొదలుపెట్టారు మీ తపాలు తయారుగా వుంటే సంచార తపాలు ఆఫీసు మీ ప్రాంతానికి వచ్చేవరకు వేచివుండనక్కరలేదు. దగ్గరలోని తపాలు ఆఫీసులో గాని, తపాలు పెట్టెలో గాని వేయండి
తపాలు రవాణా అయ్యే తుదికణంలో, సంచార ఆఫీసులలో అత్యధికంగా తపాలు వచ్చిపడితే, సార్టింగు ఆఫీసులలో జాగు, ఇబ్బంది కలుగుతుంది.
ఎప్పుడు వ్రాసిన తపాలు అప్పుడే పెట్టెలో వేస్తే తపాలు ఆఫీసు వారి పని తేలిక అవుతుంది.
అత్యవసరమైనప్పుడే సంచార తపాలు ఆఫీసును వినియోగించండి.
మీ సౌకర్యంకోసం మాతో సహకరించండి
తంతి-తపాలా శాఖ
DA 59/544

...ల పంచాంగం

...మ సం॥ కార్తీక బ॥ ద్వాదశి
...॥ నవంబర్ 16 బుధవారము
...దశి ప 11-7 వా॥ తె ప 8-56
...హా. 4-43 ల 6-17 కు
...దశి నవంబరు 17 గురువారం
...ద్వాదశి ప 9-48 చిత్ర ప 8-20
...శ. 1-38 ల 8-9 కు

...ంధ్రపత్రిక

...యువి మొదలించిన
...ఉత్సవియము తన మనవంబున తగు వా
...కు నవి పేయుటనికి
...ణము పరమధర్మపత్రముల కెల్లన్
(మహాభారతము)

...మ సం॥ కార్తీక బ॥ ద్వాదశి
బుధవారము

...రత్ - చైనా సంబంధాలు

—(o)—

...59 లో భారత - చైనా ... సరిహద్దులను గురించి ... తగాదా, అదిప్రారంభమై ... ఎట్లానున్నదో, ఇప్పుడు ... అట్లాగే వున్నది. ఈ ... ప్రశ్నలను గురించి చైనా ... పార్లమెంటులో ఎత్తారు. "సిక్కిం, భూటాన్, లడక్ ల విముక్తిని గురించి చైనా కమ్యూనిస్టులు సాగిస్తున్న ప్రచారాన్ని" గురించి వీరు ఆ సందర్భంలో ప్రస్తావించారు. శ్రీ నెహ్రూ ... సిక్కిం, భూటాన్‌ల ... సంరక్షణ విషయంలో భారత దేశం ఖాధ్యతలను గురించిన ... కొన్ని హామీలుగూడా ఇచ్చారు. 1959 సెప్టెంబరు 7 న భారత ప్రభుత్వం ప్రకటించిన ప్రథమ శ్వేత పత్రంలో ఈ వ్యవహారాన్ని గురించిన ప్రసక్తి చాలా వుంది, ఆ శ్వేత పత్రంలో వున్న ప్రకారంచైనా ఈ రెండు పర్వత రాజ్యాలనుగురించి ధ్వంద్వ వైఖరినిఅవలంబించినట్లు వ్యక్తం అవుతుంది. (1) భారత దేశం, చైనా సరిహద్దుల వ్యవహారంలో, ఈ రాజ్యాల ప్రసక్తి అనవసరం. (2) సిక్కిం, భూటాన్‌లపై చైనా దురాక్రమణ సాగించదు, భారతదేశంతో ఈ రెండు దేశాలకు వున్న సంబంధాలను చైనా గౌరవిస్తుంది.

ఈ విషయాలను చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లే 1959 మార్చి 2 న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకు వ్రాసిన ఉత్తరంలో స్పష్టం చేశారు ఆయన అన్న మాటలు ఇవి: 'చైనా ఈ రెండు పర్వత రాజ్యాల మీద దాడి చేయదు భారత్ -చైనా సరిహద్దు సమాలోచనలలో ఈ రాజ్యాల ప్రసక్తి అనవసరం. అయినా నేను హామీ ఇస్తున్నాను ఈ రెండు పర్వత రాజ్యాలతోను స్నేహంతో వ్యవహరించడానికి చైనా సిద్ధంగా వుంది ఈ రెండు రాజ్యాలమధ్య, భారత దేశం మధ్యవున్న సంబంధాలను చైనా ఎప్పుడూగౌరవిస్తూనేవుంటుంది" అయినా ఈ గౌరవించడం ఎంత అందంగా వున్నదంటే, చైనా తన దేశపటంలో, భూటాన్‌లోని 400 చదరపుమైళ్ల ప్రాంతాన్ని తనదిగా చూపిస్తున్నది. సిక్కిం, భూటాన్‌ల విముక్తిని గురించిన ప్రచారాన్ని ఇంకా కొనసాగిస్తూనే వున్నది, ఈ విషయాన్ని భారత ప్రభుత్వం కొత్త శ్వేత పత్రం వెల్లడి చేస్తున్నది.

అనగా చైనా ఇంకా భారత దేశంమీద దురాక్రమణలు చేయడం మానుకోలేదు. రెండు రకాలుగా ఈ దురాక్రమణలను సాగిస్తున్నది. పైగా భారత రక్షిత రాజ్యాలయిన సిక్కిం, భూటాన్ లను కబళించాలని చూస్తున్నది. ఇవిగాక, బారాహోతి మొదలైన ప్రాంతాలను గురించిన తగాదాలు ఇంకా అట్లాగేవున్నాయి. వాటినిచైనా కెలుకుతూనే వుంది ఇంకా చైనాలో మార్పు రావడం ఏమిటి?

నాలు అవి తమవికావని చైనా ప్రభుత్వం బుకాయించినంత మాత్రంచేత ఈ వ్యవహారం ఎరిసిపోదు. అమెరికా మీదకు త్రోసిన మాత్రంచేత, అది "పజం"కాదు. ఇట్లా చైనా గురాక్రమణలు సాగించడమే కాకుండా, రెండు మిత్రరాజ్యాల మధ్య సహవాసాన్ని చెడగొట్టడానికి గూడా ప్రయత్నం చేస్తున్నది అంతర్జాతీయ వ్యవహారాలలో ఇంతకన్నా, అవినీతి అంటూ ఇంకొకటి కన్పించదు.

చైనా వైఖరిలో ఏ రకమైన మార్పుగాని రాలేదు అనడానికి ఇంకో ఉదాహరణను గూడా చూపించవచ్చు. 1957 లోనే చైనా ప్రభుత్వ ప్రచారకులు ఉద్యోగులు సిక్కిం భూటాన్‌ల "విముక్తిని గురించి వాచా విడంబనం ప్రారంభం చేశారు. ఈ విషయాన్ని 1959 ఆగస్టు 13న ప్రజాసోషలిస్టులు పార్లమెంటులో ఎత్తారు. "సిక్కిం, భూటాన్, లడక్ ల విముక్తిని గురించి చైనా కమ్యూనిస్టులు సాగిస్తున్న ప్రచారాన్ని" గురించి వీరు ఆ సందర్భంలో ప్రస్తావించారు. శ్రీ నెహ్రూ సిక్కిం, భూటాన్‌ల సంరక్షణ విషయంలో భారత దేశం ఖాధ్యతలను గురించిన కొన్ని హామీలుగూడా ఇచ్చారు. 1959 సెప్టెంబరు 7 న భారత ప్రభుత్వం ప్రకటించిన ప్రథమ శ్వేత పత్రంలో ఈ వ్యవహారాన్ని గురించిన ప్రసక్తి చాలా వుంది, ఆ శ్వేత పత్రంలో వున్న ప్రకారంచైనా ఈ రెండు పర్వత రాజ్యాలనుగురించి ధ్వంద్వ వైఖరినిఅవలంబించినట్లు వ్యక్తం అవుతుంది. (1) భారత దేశం, చైనా సరిహద్దుల వ్యవహారంలో, ఈ రాజ్యాల ప్రసక్తి అనవసరం. (2) సిక్కిం, భూటాన్‌లపై చైనా దురాక్రమణ సాగించదు, భారతదేశంతో ఈ రెండు దేశాలకు వున్న సంబంధాలను చైనా గౌరవిస్తుంది.

సింహావలోకనం ★ ★ ★

గవర్నర్ల సమావేశం-2

...గవర్నరుకు, అతనిక్రింద పనిచేసే మంత్రి మండలికి మధ్య వుండే సంబంధంలోనే విస్పష్టమైన విప్రతిపత్తి వుంది. అయితే గవర్నరుకు, ముఖ్యమంత్రికి మధ్య గనుక ఒక ఏర్పాటు, మానవీయమైన ఒక నిష్పత్తి తుదిరీతి పక్షంలో ఈ విప్రతిపత్తి అంతగాఢంగా వుండదు. సర్దుకుపోతుంది ఇంగులో కూడ రాజ్యాంగం శాసిస్తున్న సర్దాలు విస్పష్టత్వం ప్రకారం అమలు జరుపబడినట్లయితే, ఇక చెప్పవలసిందే లేదు. గవర్నరుకు ముఖ్యమంత్రికి మధ్య మంచి సంబంధం ఏర్పడనట్లవుతుంది అంతేకాక పరిపాలనా వ్యవస్థ సర్వం ఎంతో బాగుపడుతుంది అందువల్ల సర్వతోముఖంగా మంచి ఫలితాలు కూడా కల్గడానికి వీలు ఏర్పడుతుంది

గవర్నర్లను రాష్ట్రపతి నియమిస్తారు కేంద్ర మంత్రిమండలి సలహా ప్రకారం ఈపని జరుగుతుంది, రాష్ట్ర ముఖ్యమంత్రులతో గూడా ఈ విషయమై సంప్రదించటం వుంటుంది కాని రాష్ట్రపతి నిర్ణయాన్ని కాదనే అధికారం ఈ ముఖ్యమంత్రులకు వుండదు కాని ఒకానొక ముఖ్యమంత్రి బలవంతుడైన పక్షంలో తనకు ఇష్టంవచ్చిన వ్యక్తినే గవర్నరుగా నియమించవలసిందని ఫట్టు పట్టనూవచ్చు, పట్టనిపట్టును నెగ్గించుకోనూవచ్చు అయితే ఇట్టి పంట పండర్భం సక్రమత్తుగా మాత్రమే సందర్భపడుతూ వుంటుంది.

ఇంతే ఏర్పాటువున్నా, పరిస్థితులు ఆసుఖంగా తయారవుతూ వుంటాయి, రాష్ట్రం గవర్నరుయొక్క సలహాను పాటించలేకపోతూ వుంటుంది. అప్పుడు గవర్నరు భూమికే సలహాదారు భూమికలాంటిది అదికూడా ఘనఘాత్మకం కాదు, హద్దులతో కూడి వుంటుంది. అయినా రాష్ట్రాలు కొన్ని కొన్ని సందర్భాలలో ఆ సలహాఫలు కలిగే లాభాన్ని కూడా అనుభవించలేకపోతున్నాయి.

కొన్ని కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రి బలవంతుడు, మంచి వ్యక్తిత్వం కలవాడు అయివుంటాడు. అప్పుడు గవర్నరు ఎంతైనా సరే అనర్హత్వభావితలాగా వుండవలసి వుంటుంది అంగులో కష్టమూ, ప్రమాదమూ రెండూ వున్నాయి ఒక్కొక్కప్పుడు ఒక రాష్ట్రంలో బలవంతుడైన ముఖ్యమంత్రి, బలహీనుడైన గవర్నరూ పనిచేస్తూ వుండటం సంభవం కావచ్చు. ఇటువంటి పరిస్థితి అపరూపంగా కాని రాదు అది వచ్చినపుడు దాన్ని భరించటమే తప్ప చేయగల్గింది ఏమీలేదు. కొన్ని సంవత్సరాల క్రిందట బొంబాయిలో యిటువంటి పరిస్థితిలే ఏర్పడింది. ఆ తర్వాత ముదాస్ రాష్ట్రంలో కూడ ఇట్లాగే జరిగింది

ఒక్కొక్కప్పుడు గవర్నర్లు ప్రజల్లోకి ఎక్కడానికి, పేరు తెచ్చుకోవటానికి ప్రయత్నం చేస్తూవుంటారు, ఒక్కప్పుడు ఆ ప్రయత్నాలు హద్దు మించిపోతూ వుంటాయి అప్పుడు ముఖ్యమంత్రి, గవర్నరుకు మధ్య రగడలు పొటమరిస్తాయి అది సహజం కుండాను ఇక్కడ తెప్పకొంతే గవర్నరు నందే వుందనీ ఒప్పుకోతెప్పదు. మన దేశంలో ఒకసామెత వుంది, రెండు కత్తులు ఒకదరలో ఇమడటం కష్టం, ఇక్కడి ముఖ్యమంత్రి గవర్నర్ల సంబంధం ఈ సామెతలాగా వుంటుంది.

అసలు గవర్నర్ల నియామకం పద్ధతిలోకుండా దోషంవుంది రాజకీయంగా శక్తివంతులు అంతరించిన వాళ్లను తెచ్చి ఈ గవర్నరు పదవుల్లో వేస్తున్నారు, ఇది తరచు జరుగుతోంది.

కాని రాజ్యాంగం గవర్నర్ల నుగురించి వేరుగా వూహించి వుంది ఆ గవర్నరుకు కొంతశక్తి, కొంతి పౌరుష్యం ఉండాలని రాజ్యాంగం అభిప్రాయం. అంగుకు కారణం వుంది గవర్నర్ల భూమిక కష్టంతో కూడుకున్నపని ఒక మంత్రివర్గానికి సలహా యిచ్చి నడిపించవలసిన వ్యక్తి గవర్నర్ల ఆటపట్టి వానిలో సలహా ఇచ్చే తాహత్తు, హెచ్చరించే సామర్థ్యం వుండాలి ఇట్లా చేస్తూ మంత్రులతో స్నేహ పూర్వకంగాను, ఫలదాయకంగాను వ్యవహరించవలసిన నేర్పు కూడా వుండాలి.

ఐ, సి ఎస్ వుద్యోగుల్ని కనుక ఈ పదవులకు నియమిస్తూవుంటే, కొంతపని జరిగివుండేది కాని, ఈ ఐ సి ఎస్ వాళ్లు రాజకీయ వేత్తల్ని నమ్మరు మంత్రులకు ఊ వుద్యోగస్తులంటే యిష్టం వుండదు ఈ యిష్టంలేక పోవడం మనకు పరిచితమైనదే. ఇంతకు ముందు ఇంగ్లండులో కూడ ఈ రకమైన అయిష్టం వుంటూవుండేది ఆ కాలంలో బొంబాయి, బెంగాలు ప్రెసిడెన్సీలకు బ్రిటన్ నుంచి ఉద్యోగులను తెచ్చి గవర్నర్లుగా వేస్తూ వుండేవాళ్ళు వాళ్ళంటే ఇక్కడి వాళ్ళకు పడేదికాదు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐ సి, యస్ వాళ్లు బ్రదగగుమాత్రమే గవర్నర్లుగా పని చేశారు వీళ్లకూడా రిటైర్డు ఐ సి యస్, బ్రిట్లింగ్ అంతే అయిష్టం ప్రబలిపోయిందంటే, ఒక ముఖ్యమంత్రిని, ఒక రిటైర్డు ఐ సి యస్ ఉద్యోగిని గవర్నరుగా వేస్తాము, సరేనా?! అని అడిగారాయన సమ్మతిస్తాడు" అన్నాడు రాజకీయవేత్తలోంచి ఒక వ్యక్తిని ఎరి గవర్నరుగా నియమిస్తాముసరేనా? అనేటరికి సరేనని ఒప్పుకున్నాడు

రాజకీయాలోంచి వచ్చిన గవర్నర్లు రాజకీయంగానే వ్యవహరిస్తారు, ఈ వ్యవహారం ముఖ్యమంత్రులకు బాధాకరిస్తూవుంటుంది, మాజీ ఐ సి యస్ ఉద్యోగులు గవర్నర్లయితే, ముఖ్యమంత్రులకు ఈ బాధ వుండదు కాని ముఖ్యమంత్రులకు వాళ్ళంటే గిట్టదు. అక్కడ్లే దంటాగు కాని ఈ మాజీ ఐ సి యస్ వాళ్ళను గవర్నర్లుగా నియమించిన సందర్భాలలో, ఒక్క సందర్భంలో తప్ప, మంత్రులతో కలిసి చక్కగా పని చేశారు, ఒక సందర్భంలో గవర్నరు కేంద్రంలో కార్యదర్శిగాను, ముఖ్యమంత్రి కేంద్రమంత్రిగాపనిచేసినవారు ఇంగులో విచిత్రం ఏమిటంటే,ఆముఖ్యమంత్రి కేంద్రమంత్రిగా వుండగా ఆ గవర్నరు ఆయనక్రిందనే కార్యదర్శిగా పనిచేసివున్నాడు. అయినా వారిద్దరి మధ్య ఎటువంటి పొరపొచ్చము లేకుండా పని జరిగిపోయింది

—'స్టేట్స్‌మన్' సౌజన్యంతో]

శ్రీ మహేశ్ చంద్ర

విజయవాడలో హోటళ్ల హర్తాళ్

విక్రయం పన్ను విధింపుపట్ల అసమ్మతి

విజయవాడ, నవంబరు 15 వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగులు హింసకు అసమ్మతిగా ఇవాళ పట్టణంలోని దాదాపు మూడువందల హోటళ్లు, ఫలహారశాలలు, విశ్రాంతి గృహాలును హోటల్ యజమానుల సంఘం పిలుపుననుసరించి మూసివేశారు.

విజయవాడకు రోజూ వచ్చిపోయే దాదాపు లక్షమందికి ఆధారమైన ఈ హోటళ్ల వ్యాపారము 50 వేల రూపాయలవరకు వుంటుంది.

ఈ హర్తాళ్ వలన రోజుకు 6 నుంచి 8 వేల కేజీల పాలు సరఫరా చేసేవారికి దెబ్బ తగిలింది అయితే మార్కెట్ లో కూరగాయల సరఫరా 5 నుంచి 10% వరకు తగ్గాయి

రైల్వేస్టేషన్‌లోని రెస్టరెంటు, ఇతర ప్రయివేటుహోటళ్లు ముందుజనము, బారులుతీరి 'క్యూ'లో నిలబడ వున్నారు

ఇతర వ్యాపారములలాగానే ఈ వ్యాపారంలో విక్రయంపన్నుకు కాంట్రాక్టర్లు పన్నులు వసూలు చేయుటకు అవకాశము లేదనీ, అదీగాక హోటళ్లు వాడే సరుకులు ఒకేచోట పన్ను విధించేవస్తువుల జాబితా క్రిందకు వస్తాయనీ హోటల్ యజమానుల సంఘం ప్రతినిధి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

అధికారులు మా ఈ లాంఛన ప్రాయంగా చూపిన అసమ్మతిని సరిదిద్దకపోతే రాష్ట్రవ్యాప్తముగా సమ్మె జరపవలసి వస్తుందని అన్నారు.

కనీసము భోజనవిభాగాలనైనా తెరచి వుంచే అధికారులు ఏర్పాట్లు చేయవలసిగు ప్రజలు విమర్శిస్తున్నారు గత అయిదారేళ్ళలో హోటళ్ల వ్యాపారం ద్వారా ఎవరెంతసంపాదించినదీ తెలిసినవారు ఈ ఆందోళనలో అర్థము లేదంటున్నారు

అమ్మకపన్నుతో మదింపులో జరుగు ఎక్కువ అయిందనే విమర్శకు సమాధానము ఇస్తూ తాము తనిఖీకి వెళ్లినప్పుడు రోజూ తేయాకుచేసే పదార్థాలుచేయక, దొంగలెనుగా బిల్లులు వసూలు, పన్ను ఎగవేతకు హోటలువాళ్లు యత్నించినట్లు ఒక అధికారి చెప్పాడ, 8వ ఏళ్ల క్రిందట ఈ ఉద్యోగ ప్రారంభమైన ఈ వ్యాపారం ద్వారా 20 ఇళ్ల కట్టిన యజమాని ఉదంతమును ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు.

అమ్మకపుపన్ను చట్టముక్రిందకు పట్టణంలోని దాదాపు 800 హోటళ్ళలో 80 వస్తాయనీ, పెద్ద వ్యాపారస్థుల బలమంతమువలన తము కట్టిపెయబడనీవచ్చినట్లు చిన్న హోటళ్లవాళ్ళు అంటున్నారు

వీళ్ళలో తిరిగి కాఫీ అమ్మేవారికి, టీనీనూలోని హోటళ్ళవారికి గిరాకీ ఎక్కువయింది, కాఫీదుమాద అమ్మే కాఫీ ధర 0-1-0 నుంచి 0-2 0 లకు పెరిగింది సేషన్‌లోని హోటల్ జనానికి సరకు అందివ్వలేకపోయింది.

ధాన్యంధర మరీ తగ్గితే ప్రభుత్వ చర్యలు

లోక్‌సభలో పాటిల్ హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 15: "ప్రస్తుతపు ఆహార ధాన్యాల ధరల తగ్గుదల ఇంకా పడిపోయేట్లయితే వ్యవసాయదారులకు నష్టము కలుగకుండా చూచేందుకు ప్రభుత్వం చర్యతీసుకుంటుంది. ధరల పరిస్థితిని ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తున్నది. చర్యతీసుకోవాల్సిన సమయమింకా రాలేదు" అని కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పాటిల్ నేడు లోక్ సభలో శ్రీ యస్. జి. గోరే ప్రశ్నకు సమాధానమిచ్చారు.

"వ్యవసాయదార్లను రక్షించేందుకు చాలా మార్గాలున్నాయి ప్రభుత్వ ఖాతాపై మార్కెట్ లో ఆహార ధాన్యాలు ఖరీదు చేయడం ఒకమార్గం. ఇతర మార్గాలు పరిశీలనలో వున్నవి అంగుకు తగిన చర్యలు తీసుకోబడుతున్నవి సరైన సమయంలో ప్రభుత్వం చర్య తీసుకుంటుంది" అని శ్రీ పాటిల్ సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ముఖ్యప్రదేశ్‌కు సంబంధించిన ఒక విధమైన (సరిగ్రహపబడిన) మండల విధానము కొద్దిదినాల్లో అమలు జరుపడం జరుగుతుందని, ఈ నిర్వాటుక్రింద మధ్య ప్రదేశ్ లోని ఆహారధాన్యాల నిల్వల్లో ఎక్కువ ఇతర రాష్ట్రాలకు లభ్యమవుతే వని ఇంగుల్ల వచ్చేవిషయము రాష్ట్రప్రభుత్వమున్నా లేక కేంద్రమైనా భరించవలసి వుంటుందని శ్రీ పాటిల్ శ్రీ మహేశ్ మిశ్రాకు తెల్పారు.

"కొన్ని ప్రాంతాలు కరవులు, వరదలు, మిక్కతెలదండ్లకు గురయినవి మొత్తముమీద పెరుగుదిస్థితి, ముఖ్యంగా ఒరిసాలు, గతిసగవత్సరంకంటె ఈ సంవత్సరం మెరగ్గా కన్పిస్తున్నది ఒరిస్సాలో వరదకు సరి కాని ప్రాంతాల్లో (పశ్చిమబెంగాల్ బొంబాయి) ఈ సంవత్సరం వరిపైరు బాగున్నది" అని ఆహార వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు

మొత్తంమీద ఎంతిష్టమైనది 1961 మే జూన్ మాసాల్లోగాని తెలియదని ఒక ప్రశ్నకు సమాధానమిచ్చాగ

"మొత్తం ఆహార ధాన్యాల ధరలు తృప్తికరంగా వున్నవి" అని కృష్ణప్ప తెల్పారు.

బెదిరింపులు కట్టిపెట్టాలి

చైనాకు భారత ప్రభుత్వం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 14: లడఖ్ వలె సిక్కిం, భూటాన్ లను విలీనం చేసుకోదలచామనే ప్రచారాన్ని కట్టిపెట్టవలసిందని చైనా ప్రభుత్వానికి భారత్ గట్టిగా చెప్పింది.

గత తొమ్మిదినెలల్లో చైనా-భారత ప్రభుత్వాలమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలతో భారతప్రభుత్వం పదేపదే చైనా ప్రభుత్వానికి తెలియచేసిన విషయం పేర్కొన్న బడింది. నూరుశాతమైనా వున్న ఈ అధికారపత్రాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ ఇటీవలే లోక్‌సభలో అందజేశారు

ప్రభుత్వ ప్రచురణలోని ముఖ్యాంశాలను "ఆంధ్రపత్రిక" విన్నదే ప్రకటించింది మిగిలిన అంశాలివి

సిక్కిం, భూటాన్‌లను ఆక్రమించాలోడానికి చైనా సైనిక బర్యలు జరుపుతోందనే చైనా ఒక్కొక్కప్పుడు ప్రకటించింది. భారతప్రభుత్వం ఈ ధోరణిని ఖండించింది. అదీకాక ఎప్పటినుండో అమలులో వున్న ఈ అలవెన్సును తీసివేయటం ధారుణం

తరవాత ప్రభుత్వము వారు సైపు గైడ్‌లకు పరీక్షలు జరుపుతున్నారే కాని, వ్యాపైన తరువాత వారి సర్టిఫికెట్లను పంపటంలో ఎంతో జాప్యం జరుగుతోంది. 1959 అక్టోబరులో వ్యాపైన వాళ్ళకు, ఇప్పటికి సంవత్సరము దాటిపోయినా కూడా సర్టిఫికెట్లు చేరలేదు. ఒరిజినల్ సర్టిఫికెట్లు లేందే దేనికైనా ఎప్లై చేసుకుందామన్నా కాని, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిస్టరుచేయించుకుందామనుకున్నా కాని ఎంతో బాధగా వున్నది కనుక ప్రభుత్వమువారు సత్వరమే ప్యాసైన వారి సర్టిఫికెట్లను పంపుటలో జాప్యము చేయవలదని ప్రార్థించుచున్నాను.

(విజయవాడ) —ఎస్. కోటేశ్వరరావు

* * *

సామర్లకోట పురపాలక సంఘం రద్దు

సామర్లకోట, నవంబరు 12. పురపాలక సంఘాన్ని వీరాదిపాటు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది ప్రస్తుత కమిషనరును ప్రత్యేకోద్యోగిగా నియమించింది

పార్టీ లక్ష్యాలకు పుర పాలనను వినియోగించుకున్నారనీ, అధికారదుర్వినియోగం చేశారనీ, కౌన్సిల్‌పై ప్రభుత్వం ఇదివరలో ఆరోపణ చేసింది, పురపాలక సంఘంలోని 20 మంది సభ్యులలో 13మంది కమ్యూనిస్టులు.(స్వ వి.)

లేఖలు:

వైపిస్టుల అలవెన్సులు

ఆర్యా, పూర్వము సైపు గైడింగు హయ్యర్ గ్రేడు ప్యాసయిన ప్రతి వైపిస్టుకు (ప్రభుత్వం ఆఫీసులలో పని చేస్తున్న ఎన్ జి. వో లు) 10 రూపాయిలు చొప్పున స్పెషల్ ఎలవెన్సును ఇచ్చేవారు కాని ఇప్పటికి రెండు సంవత్సరములనుండి ఆ ఎలవెన్సును ఇవ్వకుండా చేశారు అది చాలా బాధకలిగిస్తోంది ఎందుకంటే, కష్టపడి చేర్చుకుని డబ్బు వెచ్చించి హయ్యర్ గ్రేడు ప్యాసవుతే నేకాని ఈవాడు ఏ ఆఫీసులోనూ ఉద్యోగము దొరకుట కష్టమైపోతున్నది పోనీ "లోయర్ గ్రేడు ప్యాసవుతే నేచాలునులే"అని ఎవ్వరూ ఉద్యోగములో చేర్చుకోరు. హయ్యర్ గ్రేడు తప్పని సరిగా ప్యాసైవుండాలి. అసలు హయ్యర్ గ్రేడు ప్యాసవుతే మాత్రం ఆనవరంగా 10 రూపాయిలు అధనంగా ఎందుకివ్వాలికి? అనొచ్చు కాని ఇప్పుడు బి ఎ కాని మరి యేయిలేర డిగ్రీ కాని ప్యాసైన వారికి అదనంగా 12 రూపాయలు ముట్టజెప్పుతున్నారు. అలాగే సైపుగైడింగు హయ్యర్ గ్రేడు ప్యాసైనవారికు ప్రత్యేకతి చూపించాలి అదికాక ఎప్పటినుండో అమలులో వున్న ఈ అలవెన్సును తీసివేయటం ధారుణం

తరవాత ప్రభుత్వము వారు సైపు గైడింగు పరీక్షలు జరుపుతున్నారే కాని, వ్యాపైన తరువాత వారి సర్టిఫికెట్లను పంపటంలో ఎంతో జాప్యం జరుగుతోంది. 1959 అక్టోబరులో ప్యాసైనవాళ్ళకు, ఇప్పటికి సంవత్సరము దాటిపోయినా కూడా సర్టిఫికెట్లు చేరలేదు. ఒరిజినల్ సర్టిఫికెట్లు లేందే దేనికైనా ఎప్లై చేసుకుందామన్నా కాని, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలలో రిజిస్టరుచేయించుకుందామనుకున్నా కాని ఎంతో బాధగా వున్నది కనుక ప్రభుత్వమువారు సత్వరమే ప్యాసైన వారి సర్టిఫికెట్లను పంపుటలో జాప్యము చేయవలదని ప్రార్థించుచున్నాను.

(విజయవాడ) —ఎస్. కోటేశ్వరరావు

* * *

ఉపాధ్యాయుల ప్రిలిమినరీ టెస్టు

ఆర్యా, కొన్ని ఉన్నత పాఠశాలలను హైయ్యర్ సెకండరీ పాఠశాలలుగా రూపొందించి యున్నారు పదవ పాఠశాలలో పని చేయు బి యిడి ఉపాధ్యాయులకు ప్రిలిమినరీ పరీక్షపెట్టి అందు కృతార్థులయినవారికి స్థళ్ళకోలశిక్షణ మనుగా గోజుగోజుకు జిల్లాలవారు అవుతున్నది. ఇది చాలా అవస్థపడవలసి వస్తుంది. హయ్యర్ సెకండరీ పాఠశాలలో పని తిగాదా దీన్ని పరిష్కరించేందుకు ఆతి బేలిక మార్గము ఒకటి వుంది. శ్రీ పల్లంరాజుగారిని ఈ పదవికి ఎన్నుకోవడం అన్నివిధములగాను మంచిదే అయినా ఆయన ఆరోగ్యము బాగుండక లేదని అంటున్నారు అంతేగాక కాంగ్రెసువారిలోనే కొందరు అప్పుడే ఆయనకు మురాతత్వాన్ని కూడా అంటగట్టుతున్నారు కాబట్టి ఈ పరిస్థితిలో మరొకరిని ఈ పదవికి ఎన్నుకోవడం శ్రేయస్కరమని తోస్తున్నది ఇందుకు అన్నివిధాలా శ్రీ కాళేశ్వరరావుగారు అర్హులుగా కనిపిస్తారు కారణం ఆయన ముక్కుకలు తీసిన రాజకీయవేత్త అరి తేగిన వృద్ధుడూ కి. ఈయనను ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకునే పక్షంలో ఇంకో సమస్యకూడా పరిష్కారం అవుతుంది ఐక్యసంఘటన వారు ఎన్నికల సంఘంలో ఏర్పరచిన భారీని భర్తీచేయడం విషయంలో చేసిన పెడుతున్నారు అది ఇందువల్ల తీరిపోతుంది

విజయవాడ, నరసింహశర్మ.

* * *

శ్రీ కాళేశ్వరరావును ఎన్నుకోవడం మంచిది

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు ఎన్నిక సమస్య అకస్మాత్తుగా గోజుగోజుకు జటిలం అవుతున్నది. ఇది చాలా అవమానకరమైన విషయం. హయ్యర్ సెకండరీ పాఠశాలలో పని తిగాదా దీన్ని పరిష్కరించేందుకు ఆతి బేలిక మార్గము ఒకటి వుంది. శ్రీ పల్లంరాజుగారిని ఈ పదవికి ఎన్నుకోవడం అన్నివిధములగాను మంచిదే అయినా ఆయన ఆరోగ్యము బాగుండక లేదని అంటున్నారు అంతేగాక కాంగ్రెసువారిలోనే కొందరు అప్పుడే ఆయనకు మురాతత్వాన్ని కూడా అంటగట్టుతున్నారు కాబట్టి ఈ పరిస్థితిలో మరొకరిని ఈ పదవికి ఎన్నుకోవడం శ్రేయస్కరమని తోస్తున్నది ఇందుకు అన్నివిధాలా శ్రీ కాళేశ్వరరావుగారు అర్హులుగా కనిపిస్తారు కారణం ఆయన ముక్కుకలు తీసిన రాజకీయవేత్త అరి తేగిన వృద్ధుడూ కి. ఈయనను ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకునే పక్షంలో ఇంకో సమస్యకూడా పరిష్కారం అవుతుంది ఐక్యసంఘటన వారు ఎన్నికల సంఘంలో ఏర్పరచిన భారీని భర్తీచేయడం విషయంలో చేసిన పెడుతున్నారు అది ఇందువల్ల తీరిపోతుంది

విజయవాడ, నరసింహశర్మ.

* * *

ప్రాథమిక పాఠశాలలు

ఆర్యా, ప్రాథమిక పాఠశాలలలో అయిదుతరగతులు ఉన్నవి, నీవ తరగతి ఎలిమెంటరీ స్కూలులో పాసై అక్కడ మంచి టి సి తీసుకొని హైస్కూల్సులో చేరుటకు వచ్చిన విద్యార్థిని తిరుగ పరీక్షచేసి పాసైన పక్షాన ఫస్టు ఫారములో చేర్చుకొనుచున్నారు. ఒక వేళ ఫెయిలు అయిన వానికతి చెప్పుతి తెరుకని ప్రైవేటుగా చదువుకొన్న విద్యార్థి. కూడ హైస్కూల్సులో పరీక్ష చేసి ఉత్తీర్ణులైన పక్షాన ఫస్టుఫారములో చేర్చుకొనుచున్నారు యిటీస్థితిలో ప్రాథమిక పాఠశాలలుండి ఏమి ప్రయోజనము. కాబట్టి ప్రాథమిక పాఠశాలలలో 4 వ తరగతివరకు మాత్రమే వుంచి వీ తరగతి నుంచి హైస్కూల్సులో ప్రారంభిమ చేస్తే మంచిది

ఉపయోగించని ఎలిమెంటరీ స్కూల్సు ఎత్తివేస్తే ప్రభుత్వమునకు ఎంతో ఖర్చు తక్కువ అప్పుడు చదువుకోదుచ్ఛకున్న విద్యార్థులు ప్రైవేటు మాష్టర్ల సహాయముతో జరుపుకొని వచ్చినిర్మాణ్యప్రకారం హైస్కూల్సు పరీక్షలో పాసై ఫస్టుఫారములో చేరగలరు

శిష్టా వెంకటసుబ్బాయశర్మ, (గూటాల).

* * *

పచ్చి మేనెల పరకు పరుపు పన్నులు అమలు

ముఖ్య మంత్రిసంజీవయ్యహామీ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

అనంతపురం నవంబర్ 14, ఋతుకాల పరిస్థితులు క్షీణిస్తూ, ఎండ్ల నేలల్లోని వరాధార పైర్లు పూర్తిగా దెబ్బ తిన్నందుకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆందోళనను వెలిబుచ్చారు

"పచ్చి మేనెలకు కరవుపన్నులు కొనసాగిస్తాము రోడ్డుపనులు పూర్తి చేసి, కొరువులు, స్కూలు బిల్డింగులు, చిన్న నీటివనరుల పనులు మామ నివారణా పథకాలక్రింద ప్రారంభించవలసిందిగా త్వరలో ఉత్తర్వులు జారీచేస్తున్నాను కూలీలకు పనులు కల్పించి, వారిని ఆకలి నుండి తప్పించడంలో ప్రభుత్వం పని కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి హామీ నిచ్చారు

అనులు జరుపుతున్న మామ నివారణ పనుల, కాలపరిస్థితులు పరిశీలించి అవసరమైతే ఇంకా సహాయకార్యక్రమాలు తీసుకునేందుకు ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు

శ్రీయుతులు చిదంబర రెడ్డి, వేమారెడ్డి, రామాచార్లు, సుబ్బారావు, ఆంధ్రోనిరెడ్డి, సుబ్బరాయుడు, శేషాద్రి (శాసనసభ్యులు), నరసింహులు (పురపాలక సంఘాధ్యక్షులు), చౌదరి, హనుమంతప్ప (భారత్ సేవక్ కార్యదర్శి), జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

జిల్లా కలెక్టరు, శాసనసభ సభ్యులు, ఇతర అధికారులతో ముఖ్యమంత్రి ఋతుకాల పరిస్థితుల విషయమై సంప్రతించారు శ్రీయుతులు చిదంబర రెడ్డి, వేమారెడ్డి, సుబ్బారాయుడుగార్లు ఎప్పుడు కరవుపనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు ఎక్కువ చౌకగుకాణాలు తెరవాలని, దినానికి 2 నుండి 3 శేర్ల వరకు ఒక్కొక్క కుటుంబానికి విక్రయించాలని, రోడ్డులు, చిన్న నీటివనరు

నదీజలాల వివాదంలో ఢిల్లీ దురదృష్టకర వైఖరి

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ విమర్శ

హైదరాబాదు, నవంబరు 14 కృష్ణా-గోదావరి నదీ జలాల వినియోగ సమస్యపై వచ్చిన వివాదంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి "దురదృష్టకరం"గా వుందనే అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ స్థాయీ సంఘం వ్యక్తంచేసింది. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయంగా చేస్తున్న వాదనలకు, కోర్కెలకు వ్యతిరేకంగా ఆంధ్ర రైతాంగం సమీకరణ కావాలని, ఈవిధంగా మాత్రమే రాష్ట్ర శ్రేయస్సును కాపాడుకొనగలమనే దృఢనిశ్చయాన్ని వెల్లడించింది.

1951 లో నదీజలాల వినియోగంపై ఏర్పడినంగా జరిగిన సమగ్రమైన ఒడంబడికను కొనసాగించి పెంచి సాంప్రదాయానికి జాతీయగలదని, భారత సమైక్యతకు భంగం కలిగించి, రాష్ట్రాల మధ్య సోదర భావానికి అంతరాయాలు కలిగించగలదనే ఆందోళనను ప్రకటించింది

కృష్ణా - గోదావరి నదీజలాల సమస్యపై ఒక అభిప్రాయానికి రావడానికి నాను ఈ రాష్ట్ర సంఘాల ప్రతినిధులను సమావేశ పరచాలని అఖిలభారత కిసాన్ సభను కోరిందికూడా. దీని సమావేశాలు గత రెండు రోజులుగా ఇక్కడ జరిగాయి

కేంద్రం బాధ్యత

మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి వాదన

నాగపూర్, నవంబర్ 14 మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ శంకరరావు చవాన్ నేడు శాసనసభలో మాట్లాడుతూ కృష్ణా-గోదావరి నదీజలాల వినియోగంలో విభిన్న ప్రాంతీయ దృక్పథాలను సమన్వయ పరచడంలో నిర్మాణాత్మకమైన మార్గదర్శకత్వాన్ని స్వీకరించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ప్రతిపక్షాలలోని ప్రజా సోషలిస్టు, సమితి సభ్యులు ముక్తకంఠంతో చెప్పిన ప్రతిపాదనపై శ్రీ చవాన్ ఈ ప్రకటన చేస్తూ ఈ సమస్యకు రాష్ట్రప్రభుత్వం జాతీయ దృక్పథంతో, కేవలం మహారాష్ట్రప్రాంతాల న్యాయమైన అవసరాలను మాత్రమే కాక, కృష్ణా-గోదావరిలోయ ప్రాంతాలలోని పేదరాష్ట్రాల అవసరాలనుకూడా మనసులో వుంచుకొని ఈ వివాదాన్ని పరిశీలిస్తున్నదంటూ ఇలా అన్నారు:

"ఈ ఒడంబడికను పునఃపరిశీలన చేయాలని, అన్నప్రాంతాల న్యాయమైన అవసరాలను తీర్చగల సమగ్రమైన జాతీయ దృక్పథంతో కూడిన నిర్ణయమైన సూత్రాలప్రకారం ఈ నదీజలాల పంపిణీ జరగాలని మనం కోరుకున్నారా"

కృష్ణా గోదావరి నదీజలాల వినియోగ సమస్యపై అక్టోబరు మొదటివారంలో ఢిల్లీలో జరిగిన ఆయకట్టు రాష్ట్రాల మంత్రుల సమావేశం విఫలంకావడం, ఆ తరువాత అక్టోబరు 22 వ తేదీన ఆంధ్ర పబ్లిక్ వర్క్సు మంత్రి పత్రికా విలేఖరుల సమావేశంలో చేసిన ప్రకటనకు మహారాష్ట్ర శాసనసభలోని ప్రతిపక్ష సభ్యులు నేడు ఆందోళన వ్యక్తం చేయగా ఇరిగేషన్ మంత్రి ఈ ప్రకటన చేశారు

విడుదలకు గోడ్సే అర్జీ

మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్ 14 మహాత్మా గాంధీని హత్యచేసి, ప్రస్తుతం యావజ్జీవ కారాగారవాసశిక్షను అనుభవిస్తున్న గోపాల్ వినాయక్ గోడ్సేను ఎంగువల్ విడుదల చేయకూడదో సంజాయిషీ చెప్పమని సుప్రీంకోర్టు నేడు మహారాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు జారీచేసింది

గోడ్సే దాఖలు చేసుకున్న హేబియస్ కార్పస్ అర్జీమీద ప్రాథమిక విచారణ అనంతరం ఈ ఉత్తరువును కోర్టువారు జారీచేశారు. మూడువారాల అనంతరం ఈ అర్జీమీద విచారణ జరుగుతుంది

ఇంతకుముందు తనను విడుదల చేయాలంటూ గోడ్సే దాఖలుచేసిన ఎడు అర్జీలను కోర్టువారు త్రోసివేశారు

ఇప్పుడు దాఖలు చేసుకున్న కొత్త అర్జీలో మహారాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం తన శిక్షాకాలానికి యిచ్చిన కొన్ని మినహాయింపుల ఖరీదీలు తాను అనుభవించవలసిన యావజ్జీవ కారాగారవాసశిక్ష పూర్తి అయిందని గోడ్సే వాదించాడు ఈ అర్జీమీద స్వయంగా గోడ్సే సుప్రీంకోర్టులో వాదించుకున్నాడు

యు. పి., పంజాబు రాష్ట్రాల వ్యవహారాలు

పార్లమెంటులో చర్చకు సభాపతి నిరాకరణ: విరామ తీర్మానాల త్రోసివేత

న్యూఢిల్లీ, నవంబరు 14 ఉత్తరప్రదేశ్ లో రాజ్యాంగవ్యవస్థ విఫలం కావడం, పంజాబులో కర్నాల్ హత్యాకేసుపై సుప్రీంకోర్టు తీర్పులను గురించి చర్చించడానికి సోషలిస్టు సభ్యులు నోటీసు యిచ్చిన విరామ తీర్మానాలను నేడు లోక్‌సభలో సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ త్రోసివేశారు

ఉత్తరప్రదేశ్ లో వరదలను గురించి వచ్చిన మరొక విరామ తీర్మానాన్ని కూడా నిరాకరించారు మద్రాసు, తెదితర రాష్ట్రాలలోని వరదలను ప్రభుత్వం దృష్టికి తెస్తున్న మరికొన్ని తీర్మానాల నోటీసులకూడా తనకు చేరినవని, వరదలవల్ల దెబ్బతిన్న రహస్యాలలో తీసుకున్న సహాయక చర్యలను గురించి సాధ్యమైనంత త్వరగా సభవారికి నివేదిక అందజేయాలని తాను ప్రభుత్వాన్ని కోరినట్టుకూడా సభాపతి వివరించారు

ఈ తీర్మానాలను సోషలిస్టు సభ్యులు శ్రీ జగదీశ్ అవస్థి, తదితరులు ప్రతిపాదించదలచారు. దీనిమీద శ్రీ అవస్థి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో సవ్యమైన ప్రభుత్వం పని చేయడంలేదని, శాసనసభ సమావేశాలలో లేదని, కనక ఒరిస్సాలో వరదలు వచ్చినప్పటివలెనే ఇప్పుడుకూడా యు పి వరదలను గురించి ఈ సభలో చర్చించవచ్చునన్నారు

దీనిమీద సభాపతి మాట్లాడుతూ గౌరవనీయులైన సభ్యులకి వరదలను గురించి ఆందోళనకాక, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవ్వరనేది తెల్పుకోవాలనే కుతూహలం వున్నట్టు కనపడుతున్నదన్నారు యు పి తోసహా అన్ని రాష్ట్రాలలోని వరదల స్థితిగతులను గురించి ప్రభుత్వం తగినప్రకటన చేయాలని కోరారు

ఇక ఉత్తర ప్రదేశ్ లో రాజ్యాంగ వ్యవస్థ విఫలంకావడమనే తీర్మానాన్ని గురించి సభాపతి మాట్లాడుతూ ఒక మంత్రి రాజీనామాను గురించి ఇక్కడ చర్చ అనేది వుండదన్నారు. ఉత్తర ప్రదేశ్ లో పరిపాలనను నిర్వహిస్తున్న ప్రభుత్వ మొకటి కలదని, అక్కడ పరిపాలనా యంత్రం విఫలమైనప్పుడు, ఆ సంగతి చూచుకోవచ్చునన్నారు

పంజాబులో కర్నాల్ హత్యాకేసును గురించి సుప్రీం కోర్టు తీర్పు చర్చించాలని సోషలిస్టు సభ్యుడు శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ తీర్మాన ప్రతిపాదనను ఉద్దేశించారు ఈ వ్యవహారం ఇదా విరామతీర్మానంగా చర్చకు రాకూడదని సభాపతి ఇచ్చిన ఆదేశాన్ని అంగీకరిస్తూ న్యాయపాలనకు సంబంధించిన ఈ వ్యవహారాన్ని ఈసభలో ఎలా చర్చకు పెట్టవచ్చునో సలహా చెప్పమని శ్రీ సింగ్ సభాపతిని కోరారు పంజాబు వ్యవహారాలను గురించి సభలో చర్చ అవసరమన్నారు

జనసంఘసభ్యుడు శ్రీ ఎ వి వాజపేయి మాట్లాడుతూ కర్నాల్ హత్యాకేసాన్ని గురించి గతంలో అనేకప్రశ్నలకు సభాపతి అవకాశమిచ్చారని, ఇప్పుడు దీనిమీద సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందికనుక, మొత్తంపరిస్థితిని సభవారు చర్చించదలుస్తున్నారన్నారు

దీనిమీద సభాపతి ప్రసంగిస్తూ ఇది పంజాబుర స్త్రానికి సంబంధించిన వ్యవహారమని, అక్కడ శాసనసభ కలదని, వారు యీవిషయంలో తగినశ్రద్ధ తీసుకొని పరిస్థితులను సర్దుబాటు చేయవచ్చునన్నారు విరామతీర్మాన రూపంలో చర్చకు తాను అంగీకరించనని, మరొక పద్ధతి ఏదైనావుంటే సభ్యులు సూచిస్తే ఆలోచించగలనన్నారు

కాంగ్రెసు సభ్యులు శ్రీ రాంకృష్ణ గుప్తమాట్లాడుతూ గతంలో ఒక ప్రశ్నకు దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ పంత్ సమాధానంచెబుతూ సుప్రీంకోర్టుతీర్పు వచ్చినపిమ్మట దీనిసంగతి ఆలోచించగలనని వాగ్దానం చేశారని సభవారికి గుర్తుచేసి, ఇప్పుడీ వ్యవహారం సభలో చర్చకు అవకాశమివ్వాలన్నారు

దీనిమీద దేశీయ వ్యవహారాలమంత్రి పండిట్ పంత్ జోక్యంకలిగించుకొని తాని విషయం పరిశీలించాలని, విరామతీర్మానరూపంలోగాని, మరొకవిధంగా గాని ఇక్కడ దీని చర్చకు అవకాశం లేదన్న నిర్ణయానికి వచ్చారున్నారు.

గ్రంథాలయాల నిర్వహణ ఏర్పాట్లు

వికేంద్రీకరణకు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 14 గ్రంథాలయ నిర్వహణలో విభిన్న స్థాయిలలో జరిగే కృషిలో ఎలాంటి చిక్కులూ లేకుండా సహకారాన్ని పెంపొందించేందుకుగాను జిల్లా, రాష్ట్రీయ, జిల్లా, స్థానికస్థాయిలలో గ్రంథాలయ సంఘాలను విడివిడిగా విభజించాలని డాక్టర్ ఎస్ ఎం రంగనాథన్ అన్నారు

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కేంద్ర కార్యాలయంలో జరిగిన సదస్సులో గ్రంథాలయ సంఘాల విషయాలపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ రంగనాథన్ పై విధంగా అన్నారు

రాష్ట్ర గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోడాటి నారాయణరావు అధ్యక్షత వహించారు

ప్రావిడెంటు ఫండు చట్టం

చిన్న సంస్థలకు కొత్తగా అమలు

న్యూఢిల్లీ, నవంబరు 14 20 మంది అంతకుమించిన పనివారు వున్న సంస్థలన్నింటికీ ప్రావిడెంటు ఫండు చట్టం విధిగా వర్తించేటట్టు లోకసభ నేడు నిర్ణయించింది ఈ చట్టం ఇప్పుడు 50 మంది, అంతకు మించిన పనివారుకల సంస్థలకు మాత్రమే వర్తిస్తున్నది

ప్రావిడెంటు ఫండు చట్టం సవరణ ద్వారా ఈ నిర్ణయం జరిగింది ఉపకార్మికమంత్రి శ్రీ అబీదాలీ ప్రతిపాదించిన ఈ బిల్లు చక్కెర ఫ్యాక్టరీలవంటి కొంతకాలం పనిచేసే సంస్థలలో "రిటైనింగ్ అలవెన్సు"గా యిచ్చే మొత్తానికి కూడా ప్రావిడెంటు ఫండు నిబంధనలను వర్తింప జేస్తున్నది

50 మందికంటె తక్కువ పనివారితో, విద్యుచ్ఛక్తికి సహాయం లేకుండా పనిచేసే రిజిస్టరు అయిన సహకార సంఘాలకు ఈ నిబంధనలు వర్తించవు 20 మందికిపైగా 50 మందికి లోపుగాను పనివారు వున్న, లభుపరిశ్రమలు, కుటీర పరిశ్రమలకుకూడా మొదటి అయిదేళ్లు ఈ చట్టం మినహాయింపు చేస్తారు

ఈ బిల్లులోని ఏర్పాట్లలో చాలా భాగం సభ్యుల ఆమోదాన్ని పొందాయి కాని సహకార సంఘాలకు, కుటీర పరిశ్రమలకు మినహాయింపులకు కొందరు సభ్యులు అభ్యంతరాలు లేలిపారు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి బి విఠల్ రావు ఈ మినహాయింపుపై సభలో వోట్ల లెక్కింపును కోరగలనన్నారు. కాంగ్రెసు సభ్యులు శ్రీ చౌదరీ రణబీర్ సింగ్, శ్రీ డి ఎస్ శెర్మా మాత్రమే బలపరచేవారుగా నిలచారు

ఈ బిల్లుమీద మొత్తం మూడున్నర గంటలు చర్చ జరిగింది ప్రావిడెంటు ఫండు రేటును నూటికి 6¼ వంతులనుంచి 81/8 వంతులకు పెంచాలని, కార్మికులకు లాభించే విధంగా ప్రావిడెంటు ఫండు నిధులు వినియోగ స్వేచ్ఛ కమిషనర్ కు ఇవ్వాలని, పావుకొరు సమస్తాల చట్టం కిందకు వచ్చేవారికి కూడా ఈ చట్టం వర్తింపజేయాలని ఈచర్చలో పాల్గొన్న సభ్యులు సూచించారు.

నల్గొండ జిల్లాలో హత్యమీద హత్య

గ్రామకక్షల దారుణ ఫలితం

హైదరాబాద్, నవంబర్ 15 నల్లగొండజిల్లా తిప్పలమ్మగుడ్డ గ్రామంలో ఒకరోజున రెండు దారుణహత్యలు జరిగాయి నవంబరు ఆరవతేదీన జరిగిన ఈ విషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి

వి రంగారెడ్డి (వయస్సు 49) అనే ఆయనను 6-వ తేదీ తెల్లవారుఝామున తన పొలంలో నిద్రించిఉండగా ఎవ్వో హత్యచేశారు ప్రాతఃకాలంలో ఈ విషయం గ్రామస్తులకు తెలిసింది. గ్రామీణులు తమ గ్రామంలో ఉన్న 7 గురు వ్యక్తులను ఈ హత్యకు కారకులుగా అనుమానించారు హతునికి ఈ ఏడుగురికీ ఉన్న శత్రుత్వమే ఇందుకు కారణం.

ఈ అనుమానంతో గ్రామీణులు అకుమానితుల అన్వేషణకు పూనుకున్నారు అంతలో వారికి వి పాపిరెడ్డి అనే అనుమానితుడు కనిపించగా గ్రామీణులు ఆవేశంతో అతణ్ణి చావుదెబ్బలు కొట్టగ అందుతో పాపిరెడ్డికి తీవ్రమైన గాయాలు తగిలాయి

తరువాతి పాపిరెడ్డి మరణించాడు.

బిట్రగుంటవరకు జనతా ఎక్స్‌ప్రెస్‌ల నడక

న్యూఢిల్లీ, నవంబరు 15 దక్షిణ రైల్వే మండలంలో రైలుమార్గానికి గండ్లు పడినందున నవంబరు 16 (మంగళవారం) ఇక్కడనుంచి బయలుదేరవలసిన ఎర్-కండిషన్ ఎక్స్‌ప్రెస్ రద్దుచేసినట్టు ఉత్తరరైల్వే మండలం వారు నేడు ప్రకటించారు.

మద్రాసు-ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ కూడా వారం రోజులవరకు ఢిల్లీ-బిట్రగుంటల మధ్యమాత్రమే నడుస్తుందని కూడా ప్రకటించారు

ఇంతకుముందు మళ్లించబడిన నూర్జాన్ వెడుతున్న గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నేటినుంచి మామూలుమార్గాన నడుస్తున్నది

హైదరాబాదులో గ్రంథ నిధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14 బీద విద్యార్థులు, అర్హతగల విద్యార్థుల సహాయార్థం ఒక బుక్ బ్యాంకును ప్రారంభించటానికి హైదరాబాదు రోటరీ క్లబ్బువారు ఒక సంఘాన్ని నియమించారు ఈ సంఘానికి ఖాన్ బహదూర్ సి. బి. తారాపూర్ వారు అధ్యక్షులు డా॥ ఆర్. కె. భండారి, డా॥ వి కె నాయక్, శ్రీయుతులు జమ్‌షెడ్ ఇటాలియా, ఆర్ జాట్పీ, కె అనంతరామన్ (కన్వీనరు) లను సభ్యులుగా నియమించారు.



స్మిత్ స్టాన్‌స్ట్రీట్ & కంపెనీ లిమిటెడ్

నవంబరు చివరనుంచి వస్త్రాల ధరలు తగ్గుదల

అలా జరగనప్పుడు కేంద్ర చర్యలు: వాణిజ్యమంత్రి శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 14 వాణిజ్యశాఖామంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోకసభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ నవంబరు నెలాఖరుకు కొత్తపత్తి పంట రావడంతో "వస్త్రాల ధరలలో వత్తిధర ప్రధానభాగంకనక" వస్త్రాల ధరలు తగ్గుముఖం చూపగలవని చెప్పారు అలా జరగనప్పుడు అవసరమైన చర్య తీసుకొనడానికి సిద్ధపడవలసి వుంటుందన్నారు.

పత్తిమార్కెట్టుకు వచ్చిన పిమ్మట వస్త్రాలధరలు తగ్గినచో తీరాలని మిల్లు యజమానులను ఎదుదవల్ల వత్తిడి చేయలేరని బ్రజ్ రాజ్ సింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ శాస్త్రిఇలాఅన్నారు

"వత్తిడి చేయడమంటే కంట్రోల్సు, రేషనింగ్ ప్రవేశపెట్టడం కాగలదు ఈ విషయాన్ని అప్పుడే ప్రభుత్వం పరిశీలిస్తున్నదనికూడా సభవారికి చెప్పగలను తగినంతగా పత్తి పప్పయి జరిగి, పరిస్థితి మెరుగుపడడంతో కంట్రోల్సూ లేదా రేషనింగ్ ప్రవేశపెట్టడమనే సమస్యే ఏర్పడకపోవచ్చు"

అంతకుముందు శ్రీ రాజేంద్ర సింగ్ ప్రశ్నకు వాణిజ్యశాఖలో మంత్రి శ్రీ అత్యావసరకనుంగో సమాధానంచెబుతూ వస్త్రాలధరలు పెరుగుతున్న ధోరణి అగిపోయిందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు కొత్తపత్తిపంటం వచ్చడంతో మిల్లులకు సహేతుకమైన ధరలకు పత్తి పప్పయి అయ్యేటట్టుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకున్నదన్నారు

కేవలం ముడిసరుకులకు మాత్రమే కాక, ముడినూలు ధరలు కూడా తగ్గించడానికి దక్షిణభారత మిల్లుయజమానులు ఎలాంటిచర్యలు తీసుకున్నారని శ్రీ తంగమణి అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమాధానం చెబుతూ భారతి పత్తిమిల్లుల ఫెడరేషన్ ప్రతిపాదించిన ధరల ప్రతిపాదనను దక్షిణాది మిల్లు యజమానులందరూ ఆమోదించారని, మూడువాలుకు మిల్లులుమాత్రమే నిరాకరించినవనీ, వానిధరగతి ఆలోచిస్తున్నారని చెప్పాగ. వీరు చివరకు అంగీకరించనప్పుడు, ఈ మిల్లుల వస్త్రాలను గురించి తగినయోచనజరుగుతుందన్నారు. పోతే నూలువిషయంలో అన్ని మిల్లుల వారు ఫెడరేషన్ ప్రతిపాదనలు ఆమోదించారని చెప్పారు.

వస్త్రాల ధరల పరిస్థితి సడలినట్టు ఖచ్చితంగా కొనవస్తున్నదని, సన్నని, నాజూకు వస్త్రాల ధరల పెరుగుదల ఆగిపోయిందనీ, మధ్యరకం, మతికరకాల ధరల స్థితి మరింతగా మెరుగుపడిందని కూడా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వివరించారు

వస్త్రాల ధరలను గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలవల్ల వ్యక్తమైన ఆందోళనను సభాపతి గుర్తిస్తూ, మంత్రి అరికించిన విధంగా ఈ నెలాఖరులోగా ధరలు తగ్గుముఖం చూపకపోతే ఈ సమస్యపై సభలో చర్చకు అవకాశమివ్వడాన్ని గురించి తాను యోచించగలనన్నారు

సినిమాహాలు అగ్నిజ్వాలల్లో 200 మంది బాలల మృతి

450 మందికి గాయాలు: ఉత్తర సిరియాలో విషాద సంఘటన

డెమాస్కస్, నవంబర్ 14 ఉత్తర సిరియాలోని అమూడా అనేచోట ఒక సినిమాహాలులో సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 200 మంది పిల్లలు భస్మమైపోయారు మరి 450 మంది మంటలకు గాయపడ్డారని "అల్ అఖ్బార్" పత్రిక నేడు ప్రకటించింది

అధికారప్రకటన 152 మంది మరణించినట్లు తెలుపుతున్నది, పూర్తి వివరాలు రక్షణ కార్యకలాపాలు సమాప్తమైన తర్వాతగాని తెలియరావు

ఈ అగ్నిప్రమాదంలో చిక్కుకున్నవారిని రక్షించడానికి అరవ్ సైన్యాలు, రక్షకదళాలు తీవ్రంగా కృషి చేస్తున్నవనికూడా అక్కడ నుంచి ఈ పత్రిక విలేఖరి వ్రాశాడు.

12-16 సంవత్సరాల వయస్సుగల 200 మంది పిల్లలు ఒకసినిమా చూస్తూవుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు డెమాస్కస్ పత్రిక "అల్ వదా" మంగళవారం వ్రాసింది కాని తాజా వార్తలనుబట్టి ఈ సినిమాహాలులో ఇంకా ఎక్కువమంది పిల్లలు వున్నట్టు తెలుస్తున్నది

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, సిరియా కార్యవర్గం అధ్యక్షుడు అబుల్ హమీద్ సర్రాజ్‌లు ఈ పిల్లల కుటుంబాలకు సానుభూతి సందేశాలు పంపారు తక్షణికి సహాయంగా 150,000 సిరియా పౌండులు మంజూరుచేశారు

అకాలవర్షాలవల్ల కందిపంట నష్టం

రాష్ట్రంలో పంటభూమి విస్తీర్ణం నూటికి 10 వంతులు తగ్గుదల

హైదరాబాద్, నవంబర్ 14 ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కురుస్తుండడంవల్ల రాష్ట్రంలో కందిపంట చాలా దెబ్బతింటుందని అనుకుంటున్నారు. చాల ప్రదేశాలలో అసలు కందిపంట వేయనేలేదని తెలుస్తున్నది.

1960 ఆగస్టు నెలాఖరుకు కంది పండిస్తున్న భూమి 801100 అని అంచనా వేశారు.

గత సంవత్సరం ఇదే సమయంలో 3,84,600 ఎకరాలలో కందులు పండించారు గత అయిదు సంవత్సరాలలో మరుగున సంవత్సరానికి 338400 ఎకరాలలో ఈ పంట వేశారు దీనినిబట్టి గత సంవత్సరంకన్నా పది శాతమూ, గత అయిదు సంవత్సరాల సగటుకన్నా 7 శాతమూ కంది పండించే భూమి తగ్గిపోయింది.

ఆంధ్రప్రదేశ్ లో సకాలంలో వర్షాలు కురవనందున ఈ పరిస్థితి ఏర్పడింది. అంగుళపల్ల చాలా జిల్లాలలో పంటల తీరు అసంతృప్తిగా ఉన్నదని వార్తలు వస్తున్నాయి విశాఖపట్నం, పశ్చిమగోదావరి, అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కరీంనగర్ జిల్లాలలోని కొన్నిప్రాంతాలలో నాట్లు వేయలేదని తెలుస్తున్నది. మొత్తంమీద ఈ ఏడు కందిపంట చాల దెబ్బతింటుందని అనుకుంటున్నారు.

స్టాంపుల ముద్రణాలయం

మాజీ ఉద్యోగుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14 స్టాంపులను ముద్రించే ముద్రణాలయమును మరల ఏర్పాటు చేయవలసిందిగా మాజీ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతూ ఒక విజ్ఞప్తిని సమర్పించారు.

ఈ ముద్రణాలయమును 1958 లో ఎత్తివేశారు. ఇంటర్నగరాలు, తెలంగాణాకు కావలసిన స్టాంపులు ఇక్కడ అచ్చు అయ్యేవి.

"ఇప్పుడు స్టాంపులను హైదరాబాద్‌లో ముద్రించడంవలన అనేకమందికి వృత్తిలేకుండాపోయింది. ఆంధ్రప్రదేశ్‌కు కావలసిన స్టాంపులను హైదరాబాద్ సరఫరాచేయలేకుండా ఉన్నది అంగుళపల మరల స్టాంపుల ముద్రణను పునరుద్ధరించినయెడల అందరికీ సౌకర్యముగా వుంటుంది," అని మాజీ ఉద్యోగులు విన్నవించుకున్నారు

విశాఖ జిల్లాలో మిడుతలదండు

హైదరాబాద్, నవంబర్ 14 నిన్న విశాఖజిల్లా కురపంగ్రామంలో మిడుతలదండు కనవచ్చిందని నేడు ఒక అధికారప్రకటన జరిగింది

ఉస్మానియా యల్. యల్. బి. పరీక్షా ఫలితాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14 ఉస్మానియా విశ్వవిద్యాలయం సెప్టెంబరులో జరిపిన యల్ యల్ బి పరీక్షలలో ఈ క్రింది నంబర్లు గల అభ్యర్థులు వుత్తీర్ణులైనారు

యల్. యల్. బి. (కొత్త)

ప్రథమ శ్రేణి 146 నెంబరు యం ప్రభాకరరావు

ద్వితీయ శ్రేణి 4 10 12 19 20 2 31 34 36 43 46 48 49 54 55 57 69 67 73 77 78 83 91 93 95 101 02 12 13 15 17 18 29 30 32 36 67 49 43 46 47 48 52 56 టు 59 63 68 62 76 79 80 87 92 98 99 204 06 10 13 15 16 20 22 30 31 40 46 53 58 74 75 84 94 304 16 21 22 25 39 84 86 48 51 52 53 60 64 65 66 69 70 79 80 83 90 టు 98 95 400 03 04 09 టు 14 16 18 20 23 25 28 29 30 39 45 47 51 56 57 60 66 68 74 76 77 78 80 81 83 84 87 88 89 508 07 09 టు 12 14 18 19 21 23 టు 26 31 33 36 37 40 41 45 51 53 54 55 57 58 60 63 64 65 69 71 73 74 75 77 78 80 85 85 86 90 92 93 94 96 602 04 09 10 14 21 40 43 55 60 75 76 77-90 92 703 05 11 12 17 18 19 24.

యల్. యల్. బి. ప్రీవియస్

(పాత నిబంధనలు)

720 721 722

యల్. యల్. బి. ఫైనల్

(క్రొత్త నిబంధనలు)

ద్వితీయశ్రేణి 726 31 32 33 35 40 42 45 46 47 49 51 52 53 55 టు 59 61 63 65 టు 69 71 72 74 టు 80 83 84 86 టు 94 96 98 టు 804 06 08 09 10 15 18 టు 26 30 టు 33 42 టు 45 48 51 53 55 59 60 61 66 68 75 77 91 93 టు 96 98 టు 908 10 11 13 14 16 17 18 20 22 టు 29 31 టు 34 36 టు 40 42 45 53 55 60 62 63 67 69 72 74 84 88 89 90 96 97 98 1001 07 18 19 20 24 28 32 33 34 39 40 41 43 46 46 51 57

యల్. యల్. బి. ఫైనల్

(పాత నిబంధనలు)

ద్వితీయశ్రేణి. 1068 1069 1072 1074 1077 1080

వరంగల్ బీడీ ఫ్యాక్టరీలో స్త్రీ కార్మికుల సమ్మెవిరమణ

హైదరాబాద్, నవంబర్ 14. నవంబర్ తొమ్మిదవతేదీ నుండి సమ్మె చేస్తున్న తాజా బీడీ ఫ్యాక్టరీకి చెందిన జాజాపు మూడువందలమంది స్త్రీ కార్మికులు సమ్మెవిరమించి పనిలోకి వచ్చారు

వరంగల్ సిగార్ బీడీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శిని ఫ్యాక్టరీ ఆవరణలోనికి రానివ్వటం తమకు అవమానంగా భావించిన వీరు సమ్మె చేశారు.

ఆభివృద్ధి పథకాల అమలుకు పంచాయతీలకు అప్పులు

వర్తమాన సంవత్సరానికి మరో 5 లక్షలు కేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 14. మునిసిపాలిటీలు, పంచాయతీలకు ప్రతిపాదించే అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకుగాను అప్పులిచ్చేందుకు ప్రభుత్వము జాగు మరో 5 లక్షలు మంజూరు చేశారు

ఇందు నిమిత్తము ద్వితీయ ప్రణాళికలో ఈ 41 లక్షల 86 వేలు ఏర్పాటు చేసి వున్నారు. పట్టణ అభివృద్ధిపథకాల నిర్వహణ నిమిత్తముకూడా పురపాలక సంఘాలకు అప్పులిస్తున్నట్లు ప్రభుత్వప్రతినిధి ఒకరు తెలియజేశారు.

1959-60 లో 81 మార్కెట్లు, అయిదు బావులు, చెరువులు, 11 బళ్లి సాంతులు, 5 పట్టణ నిర్మాణ పథకాలు, 2 బాయి ఖానాలు, 5 కాలేజీలు, 16 గోడ్లు, ఒక పార్కు, ఆటస్థలం నిర్మాణం లేదా అభివృద్ధికొరకు 23 లక్షల 76 వేలు ఖర్చుచేశారు

వర్తమాన సంవత్సరంమార్కెట్ల అభివృద్ధి, కార్యాలయ భవనాల నిర్మాణం, పార్కులు, ఈతకొలనులు, కళాశాలల ఏర్పాటుకు ఈ 5 లక్షల 81 వేలు ఏర్పాటుచేసి వున్నారు. ఈ మొత్తము చాలనందున ప్రభుత్వము మరో 5 లక్షలు కేటాయించారు

ఎపిఫోన్

నిల్లతలు మరియు వంపిలి దాడులు.



జె ఎల్ మారిసన్, సన్ అండ్ జాన్స్, (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి కలకత్తా మద్రాస్, ఢిల్లీ

ఎపిఫోన్ నిల్లతలు మరియు వంపిలి దాడులు నుచున్నవి ఉబ్బసం రొమ్ము పడిశెం గుండెరంజు గుండెలో కఫం, హై జ్వరం, తత్వం బంధమైనవాడులవల్ల బాధపడువారికి ఎపిఫోన్ గుణకారి ఎపిఫోన్ శ్వాసించుటకు సులభపేస్తుంది సురక్షితమైనది. రూపిగా గుణమిచ్చునది శీఘ్రమైనవారణ గలిగించునది

ఎపిఫోన్ సూత్రములందలి వైద్య శాస్త్రీయమైన బొటదపదార్థముల గుణములు దిగువ వివరింపబడినవి —

1. ఎపిఫోన్ శ్వాసనాళములయొక్క కండరముల ఈడుపును పోగొట్టే శక్తివంతమైన గుణమును గలిగియున్నది

2. ఎపిఫోన్ శ్వాసనాళములు మరియు గొంతులోగల గట్టి శ్లేష్మమును పలువన పరచును. అందువల్ల ఆది సులభంగా దగ్గు మూలకంగా తొలగింపబడగలదు

3. ఎపిఫోన్ ఈపరితిత్తులందలి రక్త నాళములో అధిక బాధికమైన ఒత్తిడిని నివారించును

4. ఎపిఫోన్ గుండెలోని అత్యావశ్యకరక ఒత్తిడినతగ్గించి పనిచేసే శక్తిని హెచ్చించును



ఈ నెల 6 వ తేదీ నాడు ప్రధానమంత్రి భోపాల్‌లో భారీ విద్యుత్పరికర కర్మాగారాన్ని ప్రారంభించేశారు ఈ చిత్రంలో శ్రీ నెహ్రూతోపాటు కేంద్ర వాణిజ్యపరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్-బూతులను గూడా చూడవచ్చు మెడలో కెమేరా వేసుకున్న ఆయన సర్ పాల్ గోర్ బూత్

రెండవ పంటకు నీటి సరఫరా

పశ్చిమ గోదావరి కలెక్టరు వివరణ

ఏలూరు, నవంబరు 12 గోదావరి, పశ్చిమ, సెంట్రల్, తూర్పుడెల్టాలలో, రెండవ పంటకు నీరు సరఫరా చేయవలసిన ప్రాంతాలను నిర్ణయిస్తూ యివ్వవలసే లోకల్ లైజేషన్ డివిజన్‌వారు తీర్మానం చేసి, ప్రభుత్వానికి పంపిన నివేదిక ప్రకారం రెండవపంట భూముల నిర్ణయం ప్రస్తుత రెండవపంట తరుణం నుండే అమలులోనికి వస్తుందని రూఢిగా తెలుస్తున్నది పశ్చిమ గోదావరిజిల్లాలో సాంద్రవ్యవసాయకృషి పథకం క్రింద మొదటిసంవత్సరంఅమలులోనికితీసికొనవలసిన 20 శాతపు రెండవపంట విస్తీర్ణం ఈలోకలైజేషన్ నివేదిక ననుసరించే నిర్ణయించవలసినదని అధికారుల కాదేశము లివ్వడాలైనాయని, జిల్లా కలెక్టరు శ్రీ వై ఎం సర్దార్ ఖాన్ అన్నారు లోకలైజేషన్ పథకం ఈ రెండవపంట తరుణంనుండే అమలు జరగనున్నందున ఈ సంవత్సరం గత 25 సంవత్సరాలనుండి జరుగుచున్నట్లు, రెండవపంట అదనపు ప్రాంతాలు యివ్వడం జరగదని కూడా వారు తెలిపారు. (స్వ వి)

పారిశ్రామిక ప్రదర్శనం

వరంగలులో ఈనెల 25నుంచి

హైదరాబాద్, నవంబర్ 14 — ఈ నెల 25 వ తేదీనుండీ డిసెంబర్ 20 వ తేదీవరకూ వరంగల్లులో చాలవ వ్యావసాయక పరిశ్రమల ప్రదర్శన హైదరాబాద్ ప్రదర్శనల సంఘంవారి ఆధ్వర్యంలో జరుగుతుంది

వరంగల్ కాజీపేటల మధ్య రహదారికి ప్రక్కనఉన్న స్థలంలో ప్రదర్శనకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ బస్సు రవాణా సౌకర్యాలకు ఈ ప్రదేశం అందుబాటులో ఉంది వరంగల్లులోని ప్రభుత్వశాఖలూ, దేశీ వ్యాప్తంగా వాణిజ్య పారిశ్రామిక సంస్థలూ ఈ ప్రదర్శనలో పాల్గొనగలవని భావించబడుతున్నవి వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలూ, ఆటల పోటీలు, చేతి వృత్తుల పోటీలూ, పశుప్రదర్శన, కోళ్ళ ప్రదర్శన మొదలుగాగలవి కూడా ఏర్పాటు చేయబడ్డాయి

* * *

హైదరాబాద్ లోని కిరాణా, ధాన్యం వర్తకుడు శ్రీ బాలకృష్ణ అగర్వాల్ అతనివద్ద పని చేయుచున్న శ్రీ ఎం నరసింహులు అనే అతనిని తొలగించిన కారణంగా ఆంధ్రప్రదేశ్ వర్తక సమాస్తా సంఘంవారు ఈ పారిశ్రామిక వివాదాన్ని హైదరాబాద్ కార్మిక న్యాయస్థానానికి నివేదించారు.

తంతితీగెల చోరీ

రాజమండ్రిలో ముగ్గురి అరెసు

రాజమండ్రి, నవంబరు 11 ఐ. ఎల్ టి. డి కంపెనీ - కర్నల్ రాజు అసుపత్రి గోదావరిగట్టు ప్రాంతంలో అయిగుచోట్ల టెలిఫోన్ - టెలిగ్రాఫ్ శాఖ తీగెలను (రాగితీగెలను) దొంగిలించిన నేరానికిగాను, రాజమండ్రి రెండవటౌన్ స్టేషన్ పోలీసువారు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ టి వి రాఘవరావు ఆధ్వర్యమున, చీరికి మూలస్వామి 30) నరకు రిరాములు (30) కొడమంచిలి వెంకన్న (40) అనేవారిని నిన్న అరెసు చేసి అయిదుకేసులు నమోదు చేశారు. శ్రీ టి. వి. రాఘవరావు నేరందర్యాప్తు చేస్తున్నారు, సుమారు రు 1104 విలువ గల 184 పౌన్లు దొంగిలించబడిన తిగ కూడ వారివద్ద దొరికినది (స్వ వి)

రాజమండ్రి సినీమా పనివారి సంఘం

రాజమండ్రి, నవంబర్ 11 పట్టణ సినీమా పనివారి సంఘ విస్తృత సమావేశం నిన్న విజయా టాకీస్‌లో శ్రీ మామిడి అప్పారావు అధ్యక్షతను జరిగింది. శ్రీ జి ఎస్ బాలాజీదాస్, మామిడి అప్పారావు, చెరుకుమిల్లి హనుమంతరావు, తులసిగంగాధర రామారావు గార్లు ప్రసంగించారు

సినీమాపనివారికి కనీస వేతన నిర్ణయ సంఘమును నియమించి నందుకు రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖామాత్యుల నభినందించారు తుసంఘాన్ని రిజిస్టరు చేసేందుకు నిర్ణయించారు. కనీస వేతన నిర్ణయసంఘంవారికి నివేదిక సమర్పించేందుకు సర్వశ్రీ ఎం అప్పారావు, జి ఎస్. కృష్ణ, జి. ఎస్ బాలాజీదాస్, మట్టాడ కృపారావు, సి. హనుమంతరావు గార్లతో ఒక ఉపసంఘమును నియమిస్తూ, తీర్మానించారు. (స్వ. వి.)

అశ్రద్ధగా లారీ నడిపిన నేరం

డ్రయివరుకు 4 నెలల కఠినశిక్ష

ఒంగోలు, నవంబర్ 12 తగు అర్హత లేకుండా లారీని నిర్లక్ష్యంగా నడిపి ఐదేండ్లబాలుని మృతికి కారకుడయిన నేరానికి షేక్ భాజా మెహిద్దీన్‌కు వాలుగు నెలల కఠినశిక్షను విధిస్తూ అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ వి. దశరథరామిరెడ్డి తీర్పు చెప్పారు.

మే 28 న సాధు నరసింహం, మెహిద్దీన్ ఇరువురు సింగరాయకొండకు లారీలో వెడుతున్నారట డ్రయివరు నరసింహం అలసిపోయి స్టీరింగు ఇతని కిచ్చాడు ట్రంక్ రోడ్డుపై ఐదేళ్ల బాలునిమీదుగా లారీ వెళ్లిపోయింది అబాలుడు మరణించాడు. (స్వ వి)

కి. శే. జి. గురవప్ప నాయుడు

చిత్తూరు, నవం 13 పురప్రముఖులు శ్రీ జి గురవప్ప సుమారు మూడు సంవత్సరాలనుంచి పక్షవాత వ్యాధితో బాధపడుతూ నిన్న చనిపోయారు విరి వయస్సు 56 సంవత్సరాలు ఇదివరలో 10 ఏండ్లు పురపాలక అధ్యక్షులుగా పని చేశారు. జిల్లా కేంద్ర సహకారబ్యాంకు అధ్యక్షులుగా కూడా వున్నారు. వీరికి ఒకకుమారుడు, ఒకకుమార్తె వున్నారు

'భారత్ ప్రజాస్వామ్యవిధానమే బర్మాకు కూడా ఆదర్శం'

ప్రధాని ఉనూ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 14 భారత్ అనుసరిస్తున్న బృహత్తర ప్రజాస్వామ్య విధానాన్ని ప్రశంసిస్తూ "మీరిక్కడ సాధించిన అభివృద్ధి మాకు ప్రేరణ ప్రోత్సాహాల కల్పించినది. అమితోత్సాహముతో ప్రజాస్వామ్య విధానాన్ని మేము అనుసరిస్తాము" అని బర్మాప్రధాని శ్రీ నూ నేడిక్కడ చెప్పారు.

ప్రపంచ వ్యవహారాల (భారత్) సమితిలో ఉపన్యసిస్తూ శ్రీనూ ఇలా చెప్పాడు.

"ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానము మిక్కిలి వాంఛనీయమైనది అయినప్పటికి, దీన్ని నిర్వహించటం చాలా కష్టము. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే మనము ఎన్నుకునే సభ్యులు పురుషులు కాని స్త్రీలు కాని, నిజాయితీ పరులుగా వుండేట్లు చూడాలి అలా జరుగకపోతే ప్రజాస్వామ్యానికి ఇరైన వున్నాడు

లుంపవు

గత దశాబ్దిలో ప్రజాస్వామ్య పద్ధతిని ఈ దేశము సాధించిన బృహత్తర విజయాన్ని మేము ఆశ్చర్యముతో గమనించాము"

"చాలా ఆగ్నేయ ఆసియాదేశాలకు శ్రీనూ శాంతి చిహ్నమే కాదు; ఆశా చిహ్నము కూడాను" అని సమితి అధ్యక్షుడు శ్రీ కుంజ్రూ పేర్కొన్నారు

'తెలుగు సంస్కృతీ వర్ధని'

నగర విద్యార్థులచే మరొక సంస్థ ఏర్పాటు

మదరాసు, నవంబరు 14

తెలుగుసాహిత్య ప్రచారనిమిత్తమై, నూతన సంస్థను స్థాపించాలని గత నెల 28 వ తేదీన తాము తీసుకున్న నిర్ణయాల మేరకు, నూతనసంస్థ నిర్మాణోద్దేశ్యంతో నగరంలోని తెలుగు విద్యార్థులు ఈనెల 13 వ తేదీన హిందీ ప్రచారసభ హాలులో సమావేశమై నూతనసంస్థ నిర్మాణానికి యిప్పటివరకు జరిగిన కృషిని సమీక్షించి ఉపసంఘం తయారుచేసిన నిబంధనావళి ఆమోదించినారు నూతనసంస్థకు 'తెలుగు సంస్కృతీ వర్ధని' అని నామకరణం చేయడానికి ఏకగ్రీవంగా నిర్ణయించినారు

తెలుగు సంస్కృతి వర్ధని నిర్మాణానికి సలబంధించిన కార్యక్రమాలను నిర్వహించడానికీ, ఆమోదించబడిన నిబంధనావళి ననుసరించి నూతన సభ్యులను చేర్పించడానికీగాను ఒక తాత్కాలిక కార్యవర్గాన్ని సభవారు ఏర్పాటు చేశారు నిబంధనావళి ననుసరించి, తెలుగు సంస్కృతీ వర్ధని సభ్యత్వ సంఖ్య 101 కి పరిమితమై వుంటుంది అందులో 76 స్థానాలు విద్యార్థులకు, 25 స్థానాలు విద్యార్థేతరులకు కేటాయించబడుతవి మొత్తం సభ్యులతో కూడిన సదస్సుచే నియమించబడిన కార్యవర్గం సంస్థ కార్యకలాపాలను నిర్వహించాలని ఈ నిబంధనావళి నిర్దేశిస్తుంది

వసతి గృహానికి సలం దానం

ఖమ్మం, నవంబరు 10 ఇప్పటికి రెండు సంవత్సరాల నుండి 'వైరా' కేంద్రంలో జయప్రదంగా నిర్వహింపబడుతున్న "శ్రీఅక్కినేనివాగేశ్వరరావు వేదవిద్యార్థుల వసతి గృహానికి శాశ్వత భవనం నిర్మించే నిమిత్తం శ్రీ సంబూరి కాంతారావు సుమారు ఆరువందల రూపాయల విలువచేసే ఒక యకరం విస్తీర్ణంకల స్థలాన్ని దానం చేశారు భూమికి దానపత్రం వ్రాసియివ్వటం జరిగింది

వసతిగృహం శ్రీ కొంతారావు అగ్రహారంలోనే నడస్తోంది ప్రస్తుతం సంఘ సంక్షేమశాఖ తరఫున ఈ హాస్టల్ భవన నిర్మాణానికి కొంత సహాయం లభించనున్నట్లు తెలుస్తున్నది ఉదారులూ, విద్యాభిమానులైన ప్రజలు మరికొంత సహాయం చేయవలసివుంటుంది స్వ వి

జపాన్ రాకుమారుడు

కలకత్తా, నవం 14 జపాన్ యువరాజు భార్యా సమేతంగా కంచీ మీదుగా మైసూరు నీరు నేటి ఉదయం విమానంలో బయలుదేరారు

రాజదంపతులు శనివారం రాత్రి ఇక్కడికి వచ్చారు

దశాంశ తూకాల అమలు

పల్లెల్లో ప్రచారం చేయాలని మెహతాబ్ సలహా

భువనేశ్వర్, నవంబరు 14 ఈ సంవత్సరం అక్టోబరునుండి అమలు జరిపిన దశాంశతూకముల పద్ధతి జయప్రదం కావాలంటే పల్లెప్రజలు దానిని అనుసరించేట్లు చూడటం, ప్రచారం చేయటం అవసరమని ఒరిస్సా ముఖ్యమంత్రి డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ చెప్పారు.

అఖిల భారత తూకాలు కొలతల కంట్రోలర్ల సమావేశమును ప్రారంభిస్తూ కొత్తపద్ధతి అమల్లోకి వచ్చేందుకు కొంతకాలం పట్టుతుందని, అయితే పాత తూకాలను, కొలతలను తప్పించేందుకు కృషిచేయాలని శ్రీ మెహతాబ్ అన్నారు.

మైసూరు తృతీయ ప్రణాళిక

ప్రమాణంగూర్చి అసంగీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 14 ప్రణాళికా సంఘం, మైసూరు ప్రభుత్వ ప్రతినిధులు మూడు గోజుల చర్చ అనంతరంకూడా తృతీయ ప్రణాళికా ప్రమాణంపై అంగీకారానికి రాలేకపోయినట్లు మైసూరు ముఖ్య మంత్రి శ్రీ జట్టీ చెప్పారు

"మా అభిప్రాయాలు మేము చెప్పాము, వారి అభిప్రాయాలను వారు వివరించేశారని, డిశెంబరు 8 వ తేదీన జాతీయ అభివృద్ధిమండలి సమావేశానికి మరలఢిల్లీ వచ్చే సమయానికి తుది నిర్ణయం జరగవచ్చుని" బెంగళూరు వెళ్లేముందు శ్రీ జట్టీ చెప్పారు

రాష్ట్రప్రభుత్వము రు 350 కోట్లకు ప్రణాళికను తయారు చేసింది. దానిని రూ 220 కోట్లకు తగ్గించవలసిందిగా ప్రణాళికా సంఘం సూచిస్తున్నది.

పదిగ్రామాల ప్రజలు ఖాళీ: సూళూరుపేట పరిస్థితి

సూళూరుపేట, నవం 11: ఇచ్చట కుంభవృష్టి మూలంగా కాళంగి నది, పాముల కాల్వలకు వరదలొచ్చాయి. పరిసరాలలోని 10 గ్రామాల వారు గ్రామాలు ఖాళీచేసి ఇక్కడ తల దాచుకుంటున్నారు ట్రంకురోడ్డు వెంట 200 లారీలు ఏటూ వెళ్లలేక నిలిచి వోయాయి

ఈ గ్రామంలో కూడా చాలా పూరిళ్లు కూలిపోయాయి మద్రాసుకు కాళహస్తికి, బస్సులు నడవటం లేదు రోడ్డుమీద ఐదుగజాల లోతు నీరున్నది

సబ్ కలెక్టరు సహాయాల వివరాలు పరిశీలిస్తున్నారు వరద బాధితులకు సహాయపడుతున్నారు ఆర్యవైశ్యసంఘంవారు 2 వేల మందికి భోజనవసతి కల్పించారు

రాజంపేట జలమయం

మారమ్మమానివద్ద కిట్టవేయాలని పౌరుల వినతి

రాజంపేట, నవంబరు 13 పట్టణంలో వారం రోజులనుంచి వర్షం కురుస్తున్నది బీదలకు కూలీలకు చాలా ఇబ్బంది కలిగింది 10 వ తేదీ రాత్రి కురిసిన వర్షం కురిసింది 11 వ తేదీ ఉదయానికి చక్రాలమడుగు పొంగి పట్టణములో నీరు ప్రవేశించింది బస్సు స్టాండ వద్ద హైవేసు రోడ్డుపైన బాగా లోతుగా నీరు పారింది సుకుందరగడ్డ, సుద్దుంతిలు, ఊడుపాళెం, మున్నూరు పిన్నలలోన, సబ్ కలెక్టర్ వారి ఆఫీసు, తాలూకాఆఫీసు, ప్రభుత్వపు ఆసుపత్రిలోను, 1 అడుగు మొదలు 3 అడుగులు వరకు నీరు పారింది తాలూకాఆఫీసుపై కప్పులనుంచి వర్షం కురవడం వలన అక్కడ మరి అధ్వాన్నముగావున్నది పూరిగుడిసెలు, గోడలు, ఇతర దొడ్డిగోడలు, చాలమటుకు పడిపోయినవి నేరాలు జరుగకుండా పోలీసులు గస్తీతిరుగుతున్నారు ఈ వర్షం గురించి జిల్లా కలెక్టరుకు రెవిన్యూ అధికారులు తింతి పంపారు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి శ్రీ బలరామిరెడ్డి, ఓవర్ సీరు శ్రీ వెంకటసుబ్బయ్య, హైవేస్ జూనియర్ ఇంజనీరు శ్రీ వెంకట్రామయ్య, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, పట్టణంలో తిరుగుతూ నష్టం వివరాలు సేకరిస్తున్నారు చక్రాలమడుగు నీరు రాజంపేటలో ప్రవేశించకుండా వుండేందుకు మారమ్మమానివద్ద పొర్లుదుకట్ట కట్టమని హైవేసు అధికారులకు పలుమార్లు ప్రజలు విన్నవించారు కాని వారు శ్రద్ధ వహించనందున ప్రతి ఏటా రాజంపేట పౌరులు యీ కష్టం అనుభవించక తప్పటంలేదు (స్వ వి)

బ్రహ్మదేవం, మజరా గ్రామాలలో ఇళ్ళకు నష్టం

బ్రహ్మదేవం, నవంబరు 12 సుమారు 15 రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా గ్రామంలో 70 ఇండ్లు పడిపోయాయి మజరాలో 60 ఇండ్లు కూలిపోయాయి పొలాలలో 4 అడుగుల లోతు నీరు నిలిచింది గ్రామసీమలల్లో 6 అడుగుల లోతు నీరు ప్రవహిస్తున్నది

పెద్దవూటుకొల్వకు మరమ్మతు అవసరమని గ్రామస్థులు భావిస్తున్నారు.

హైదరాబాద్ వార్తలు:

విశాఖ జిల్లాలో కాఫీ తోటలకు రు 197 వేలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14. ఆంధ్రప్రదేశ్ ప్రణాళికాశాఖామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీశైలంలో మహారుద్రయాగము సందర్భములో రికార్డు చేసిన పండిత గోష్ఠులను, హరికథా కాలక్షేపాలు, పాటకచ్చేరీలు, శ్రీశైల ప్రశస్తి ప్రసంగాలటేపు రికార్డులను శ్రీ శెల్లంకొండస్వాములవారికి వినిపించారు. రాష్ట్ర బ్రాడ్‌కాస్టింగ్ ఇంజినీరు శ్రీ జోగారావు వివరాలు తెలియజేశారు.

* * *

శ్రీశైల ప్రాక్ ద్వారమైన త్రిపురాంతకక్షేత్రాన్ని పునరుద్ధరించే విషయమై శ్రీ శెల్లంకొండ స్వాములవారు ప్రణాళికాశాఖ మంత్రితో సమాలోచనలు చేశారు ఆహోబిలంలో జరగాల్సిన కార్యక్రమాన్ని గూర్చి మంత్రులు శ్రీవరసింగరావు, శ్రీరంగారెడ్డి, దాక్షారామంలో జరుగవలసిన కార్యక్రమాన్ని గూర్చి శ్రీ పళ్లంరాజు గారితోను స్వాములవారు సమాలోచనలు చేశారు.

* * *

విశాఖపట్నం జిల్లా ఏజన్సీ ప్రాంతాలలో వంద యకరాలలో కాఫీతోటలను పెంచే నిమిత్తము 1960-61 సంవత్సరానికి ప్రభుత్వమువారు రు 1,97,800 లకు మించని మొత్తమును మంజూరు చేశారు

* * *

తంగెడ పడవప్రమాదానికి గురియైన ముత్యాలంపాడు గ్రామంలోని మరో నాలుగు కుటుంబాలకు రు 8000 లు మంజూరు చేశారు

శ్రీ కొత్త కృష్ణయ్య కుటుంబానికి రు 1400 మూకాళ్ల నర్సిరెడ్డికుటుంబానికి రు 1000 లు పేడా గరిపిరెడ్డి కుటుంబానికి రు 800 లు శ్రీమతి మంగమ్మ కుటుంబానికి రు 800 లు ఇస్తారు పై నలుగురు పడవప్రమాదంలో చనిపోయారు

కాన్‌టాబ్
గర్భనిరోధక
మాత్రలు
కుటుంబ నియంత్రణకు
అతి నమ్మకమైనవి
వైద్యుల సంతోషకరం రాదాలి
PSST 54
నిర్మాత ఫ్రాన్సిస్ట్రిట్ & కంపెనీ లిమిటెడ్

గవర్నమెంటు లోనులలో వ్యవసాయదారులకు మాత్రం
తగ్గింపు ధరలు
11 14 B H P ఒరిజినల్ రస్టన్
యింజన్లు పార్టులు సెంట్రిఫ్యూగల్
పంపులు స్టాకునుండి
సప్లయి చేయబడును
రస్టన్ రస్టను
వివరములకు Greaves Cotton & Co Ltd వారి అధ్వర్యపుడీలర్లు
ది అగ్రికల్చరల్ & యిండస్ట్రియల్ ఇంజనీరింగ్ కో
మిల్లు సోర్సు, మెయిన్‌రోడ్, కాకినాడ. టెలిగ్రా. MILLSTORES

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street, Madras-1 Editor. S Sambhu Prasad. Phone: Madras 2544 &21747., Hyderabad 5703.

మెర్క్యురీ
అనేవే మంచి రకము
పెన్సిల్సు
అనేక రకములలో, రంగులలో ముఖ్యమైన స్టోర్సు లన్నిటిలో దొరకును.
Manufactured by THE MADRAS PENCIL FACTORY
3, STRINGER S STREET, MADRAS 1.

Alembic
గ్లైకోడిన్
టెర్స్-వసాకా
దగ్గును ఆపుతుంది
GLYCODIN TERS VASAKA
ఎండు కోరింత, వదలని దగ్గులకు విశ్వసనీయమైన రక్షకమైన గృహవైద్యము



మెడ్రాస్ మోటార్ & జనరల్
ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
వారితో భీమా చేసినప్పుడు అన్ని
క్లెయిములు త్వరగా తీర్చబడును



నిల్వచేసిన ధాన్యం మొదలుకొని పెద్ద పెద్ద భవనాలు, గోడౌన్ల వరకు అగ్ని ప్రమాదముల రక్షణకు బీమాలు తీసుకొనబడును.
మీ ఆస్తులు వస్తువులు అమూల్యమైనవి వాటిని మెడ్రాస్ మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో అగ్ని, దేశీయ సముద్ర ప్రమాదములనుండి రక్షణకు బీమా చేయండి
TVS
IWT-TVS-MMG 1107
మెడ్రాస్ మోటార్ & జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్
(టివియస్ వారి సంస్థ) మద్రాసు